ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 04, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు






# పశువుల్లా మారారు.. పసి ప్రాణం తీశారు!

## నమ్మి వస్తే .. ఉసురు తీస్తున్నారు..!

బలైన మరో పసిప్రాణం ..

ప్రశ్నించే బంధువులకు .. నిర్లక్ష్యపు సమాధానం

తీరు మారని ఏరియా ఆసుపత్రి సిబ్బంది

సిబ్బంది కొరత సాకుతో .. విధుల పట్ల నిర్లక్ష్యం

ఉన్నదే అర కొర డాక్టర్‌లు.. వారి సొంత నర్సింగ్‌లకే ప్రాధాన్యత

అమానుషంపై ఫిర్యాదు వద్దు.. విచారణ జరిపిస్తా : ఓ ఉన్నతాధికారి ?

2వ పేజీలో...

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం అర్ధరాత్రి ఒక అమానుష ఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. భద్రాచలంలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి నిలయమైన ఒక ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో పనిచేసే కార్యాలయంలో పని చేస్తున్న మహిళ తన కుమార్తెకు పురిటి నొప్పులు రావడంతో బుధవారం ఏరియా ఆసుపత్రిలో ప్రసవం కొరకు చేర్పించారు. గర్భిణీకి శస్త్ర చికిత్స ద్వారా డెలివరీ చేసి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అయితే గర్భిణీ వచ్చినప్పటి నుండి ఏరియా ఆసుపత్రి వైద్యుల సూచనల మేరకే నడుచుకుంటుంది. చికిత్సపై పూర్తిగా అవగాహన ఉన్న వైద్యులు డెలివరీ అనంతరం సరైన జాగ్రత్తలు, వైద్య సదుపాయాలు కల్పించడంలో విఫలం కావడం చేత శుక్రవారం అర్ధరాత్రి మూడు రోజుల శిశువు మరణించిన ఘటన విస్మయానికి గురిచేసింది. ఈ అమానుష ఘటనపై ప్రభాతవార్త వివరాలు సేకరించగా... సభ్య సమాజం సిగ్గుపడే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.

2 లో..



## అవును నిజమే.. కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యమే

### స్థానిక ఇసుకతోనే సీతారామాలిఫ్ట్ పనులు

గుండేటివాగు పాడికుండ ఆ ఉన్నతాధికారి చెప్పింది అక్షరసత్యం

సప్లయిర్ల మధ్య మనస్పర్థలతో గుట్టురట్టు

రిజర్వ్‌ఫారెస్ట్ ఏరియాలోనే బరితెగించి సేకరణ

ఇది నేరమని ఇరిగేషన్ మంత్రికి చెప్పిన లోకసభ

అశ్వారావుపేట/సత్తుపల్లి : ప్రభాతవార్త: గత ప్రభుత్వపు ప్రతిష్టాత్మక సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లోని సివిల్ పనుల విషయంలో తవ్వేకొద్దీ అవినీతి ఊట పెల్లుబుకున్నది. ఇప్పటికే రూ.7500 కోట్లు ఖర్చుచేసేసినట్లు ప్రస్తుత ప్రభుత్వమే వెల్లడించింది. ఇందులో 42శాతానికి పైగా కాంక్రీట్ పోర్షన్ ఉన్నది. పంప్‌హౌస్‌లు-ఇన్‌టేక్ హెడ్‌వర్కులు-ప్రధాన లేదా పిల్ల కాలు వలమీద రకరకాల చిన్నపెద్ద బ్రిడ్జిలు-కాలువల్లో అడుగుభాగాన కాంక్రీట్ ఇలాంటివెన్నో ఎస్టిమేషన్‌లో పొందుపరిచారు. అందుతున్న ఉన్నతస్థాయి సమాచారం ప్రకారం ఈ సిమెంట్ భాగానికే రూ.2500 కోట్లకు పైగా ఎక్స్‌పెండేచర్ నమోదయినట్లు తెలుస్తున్నది. ఇదంతా ఎందుకు చెప్పాల్సివచ్చిందంటే.,ఇంత డబ్బు పెట్టిన ఈ విభాగంలో నాణ్యమైన ఇసుకను వినియోగించాలి. ఇంతకుముందే చెప్పుకున్నట్లు "రివర్‌శాండ్" అన్నమాట. ఇదయితేనే పనులు పదికాలాలపాటు నిలబడి ఉంటాయి. ఇదిగో ఇక్కడే అసలు కథ మొదలవుతున్నది.

## విద్యా విధానంలో సమూల మార్పులు

విద్యార్థుల్లో పోటీ తత్వం అవసరం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2వ పేజీలో...



ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

## భద్రాచలం ప్రజలను గుండెల్లో పెట్టుకుని.. కాపాడుకుంటాం

రేవంత్‌కు సీఎం పదవి కేసీఆర్ భిక్షే

అటు ఢిల్లీలో, ఇటు గల్లీలో తెలంగాణ రాష్ట్రం గురించి గొంతెత్తేది బీఆర్ఎస్సే

అదానీతో అంటకాగి బీజేపీతో కుమ్మక్కైంది ఎవరో ప్రజలకు తెలుసు

రానే రాదన్న సీటును భద్రాద్రి ప్రజలు బీఆర్ఎస్‌కు ఇచ్చారు

మాజీ మంత్రి తన్నీరు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ప్రజలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్షేనని తెలిపారు. అటు ఢిల్లీలో, ఇటు గల్లీలో తెలంగాణ రాష్ట్ర సమస్యలపై గొంతెత్తేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. అదానీతో అంటకాగి బీజేపీతో కుమ్మక్కైంది ఎవరో ప్రజలకు తెలుసునని అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్‌లో భద్రాచలం నియోజకవర్గ స్థాయి మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల

8 లో..



## గాంధీభవన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ఖమ్మం ఎంపీ సీటు కోసం దరఖాస్తు చేసిన మల్లు నందిని

వందలాది కార్ల ర్యాలీతో హైదరాబాద్ వెళ్లిన భట్టి సతీమణి



2 లో..

ఖమ్మం వార్త ప్రత్యేక ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మల్లు నందిని శనివారం ఖమ్మం నుండి భారీ కార్ల ర్యాలీతో

# పశువుల్లా మారారు .. పసిప్రాణం తీసారు ..!

(మొదటి పేజీ తరువాయి..)

మహిళ ప్రసవం అనంతరం తల్లి,బిడ్డలు క్షేమంగా ఉండగా .. శుక్రవారం బిడ్డ నలతగా ఉందని, వైద్యులకు వివరించుకోవడానికి ప్రయత్నించగా గురువారం నుండి ఎటువంటి డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో విధులు నిర్వహిస్తున్న నర్సుల సలహా మేరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఒక డాక్టర్ ఆధీనంలో ఉన్న ప్రైవేటు నర్సింగ్‌హోంకు తీసుకుని వెళ్ళి చూపించారు. ఏరియా ఆసుపత్రికి చెందిన పిల్లల వైద్యుడు తన సొంత నర్సింగ్ హోంలో శిశువుకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఎటువంటి సమస్య లేదని, క్షేమంగా ఉందని, కొన్ని మందులు రాసి వాడమని చెప్పి, తిరిగి ఏరియా ఆసుపత్రికి పంపించారు. ఏరియా ఆసుపత్రికి చేరిన తల్లిబిడ్డలు సాయంత్రం వరకు క్షేమంగా ఉండి రాత్రి 10 గంటల సమయంలో శిశువు అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన చెంది ఆసుపత్రి సిబ్బంది దృష్టికి తీసుకుని వెళ్ళగా వైద్యుడు అందుబాటులో లేరని, ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని తెలియజేశారు. సుమారు అర్ధరాత్రి 1 గంటల సమయంలో డాక్టర్ పిల్లల వార్డులో ఉన్నారు. అక్కడికి తీసుకు రండి అని కుటుంబసభ్యులకు నర్సులు చెప్పడంతో హుటాహుటిన పిల్లల వార్డుకు తీసుకుని వెళ్ళి డాక్టర్‌కు చూపించగా అప్పటికే ప్రాణం పోయినట్లు నిర్ధారించారు. ఇట్టి అమానుష సంఘటనపై కోపోద్రిక్తులైన సంఘటనలు .. ఇది కేవలం మీ నిర్లక్ష్యం వల్లనే పసి ప్రాణం బలి కొన్నారని "పశువుల్లా మారి .. పసిప్రాణం తీసారు " అని, మిమ్మల్ని "నమ్మి వస్తే ఉసురు తీస్తున్నారు" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. జరిగిన సంఘటనపై సర్టిఫై చేస్తూ లెటర్ ఇవ్వమని, డాక్టర్‌పై ఒత్తిడి తెస్తే నేను చేసేది ఏమీ లేదు .. రేపు ఉదయం డ్యూటీ డాక్టర్ వస్తాడు .. అతని దగ్గర తీసుకోండి అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని బంధువులు వాపోయారు. ఉదయం 10.30 గంటలకు విధులకు హాజరైన డ్యూటీ డాక్టర్‌ను సంప్రదించగా జరిగిన సంఘటనపై నాకు ఎటువంటి సంబంధం లేదు. మీకు రాత్రి చెప్పిన డాక్టర్ ఎవ్వరూ .. అతని దగ్గరికి వెళ్ళి మాట్లాడుకోండి .. మీరు తక్షణమే ఇక్కడి నుండి బయటకు వెళ్ళండి అని బెదిరింపు దోరణిలో బంధువులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**–తీరు మారని ఏరియా ఆసుపత్రి సిబ్బంది**

గరీబు వాడి దేవాలయంలో దేవుడిగా కొలవబడి భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యుల ప్రవర్తన చూస్తుంటే అది దేవాలయమా ..? యమ లోక ద్వారమా ? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఏరియా ఆసుపత్రిలో అనేక అమానుష సంఘటనలకు నిలయంగా మారుతుంది అన్నడంలో అతిశయోక్తి కాదు. పసిపిల్లల మిస్సింగ్ నుండి చిన్నపాటి జబ్బుతో ఆసుపత్రికి వచ్చి సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. ఇంత జరుగుతున్నా ప్రజల నుండి ఎంత వ్యతిరేకత వచ్చినా .. ఏరియా ఆసుపత్రి సిబ్బంది పనితీరులో ఎటువంటి మార్పు లేకపోవడం శోచనీయం. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, తెలంగాణ వంటి రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఏజెన్సీ ప్రాంతంలోని అతిపెద్ద ఆసుపత్రిగా పేరున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రికి నిత్యం వేలాదిమంది వ్యాధిగ్రస్తులు, గర్భిణీలు వైద్య సేవల కొరకు వస్తూనే ఉంటారు. దేవాలయంగా భావించి ఇక్కడ తన జబ్బు నయం అవుతుందని కొడంత ఆశతో వచ్చే బీద వారికి డాక్టర్‌ల నిర్లక్ష్యం ప్రవర్తన, సిబ్బంది అందుబాటులో లేకపోవడం వంటికి తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయి. ఏరియా ఆసుపత్రుల్లో విధులను సక్రమంగా నిర్వర్తించేటట్లు చేయడంలోను, ఆసుపత్రి నిర్వహణలోను, ప్రభుత్వం నుండి అవసరమైన మందులు, సామాగ్రి వంటివి చేకూర్చడంలోను వంటి వాటిని సమర్ధవంతంగా నిర్వర్తించే అడ్మినిస్ట్రేషన్ అధికారి విఫలం కావడం దీని అంతటికి కారణం అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**–ఉన్నదే అర కొర డాక్టర్‌లు .. వారి సొంత నర్సింగ్‌లకే ప్రాధాన్యత**

భద్రాచలం ఏరియా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు సిబ్బంది కొరత అనే వంక బ్రహ్మాస్త్రం దొరికింది. దీనిని అడ్డం పెట్టుకుని ఇక్కడ పనిచేసే వైద్యులు ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లు ఏర్పాటు చేసుకుని, అక్కడ విధులు నిర్వహిస్తూ ఏరియా ఆసుపత్రికి అత్యవసర సమయాల్లో మొక్కుబడిగా వెళ్ళి రావడం పరిపాటిగా మారింది. ఎవరైనా డాక్టర్ అందుబాటులో లేరని ప్రశ్నిస్తే సిబ్బంది కొరత అవసరం అయినంత మేరకు డాక్టర్‌లు లేరని, ఉన్న వారిని సర్దుబాటు చేస్తున్నామని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలియజేయడం శోచనీయం. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇక్కడ పనిచేసే మెజార్టీ డాక్టర్‌లకు ఇదే పట్టణంలో ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లు ఉండడం, అక్కడనే పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తించడం జగమెరిగిన సత్యం. ఇది చాలదన్నట్లుగా ఏరియా ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లతో ప్రత్యేక పరీక్షలు చేయాలని, ఇక్కడ అవి అందుబాటులో లేవని, పట్టణంలో ఉన్న ఫలానా ఆసుపత్రికి వెళ్ళండని, నర్సుల ద్వారా ఉచిత సలహాలు ఇచ్చి, అక్కడికి వెళ్ళిన తరువాత అదే ప్రభుత్వ డాక్టర్ ప్రత్యక్షం అవ్వడంతో ఆశ్చర్యానికి గురైన సంఘటనలు కోకొల్లలు. ఇంత జరుగుతున్నా .. జిల్లా వైద్యాధికారులకు కళ్లండి చూడలేని కబోద్దుల్లా, చీమ కుట్టినట్లు అయినా లేకపోవడం గమనార్హం. శుక్రవారం అర్ధరాత్రి పసిగుడ్డు ప్రాణం కోల్పోయిన సంఘటనపై ఒక జాతీయ పార్టీకి చెందిన జిల్లా అధ్యక్షుడు జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకువెళ్ళినా, దానిపై స్పందించి బాధితులతో మాట్లాడిన దాఖలాలు శనివారం సాయంత్రం వరకు కూడా లేకపోవడం వీరి పనితీరుకు నిదర్శనం.

**–జరిగిన అమానుషంపై ఫిర్యాదు వద్దు .. విచారణ జరిపిస్తా .. ఓ ఉన్నతాధికారి ?**

శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అమానుష సంఘటనపై తీవ్ర కోపోద్రిక్తులైన గర్భిణీ కుటుంబసభ్యులు ఉన్నత అధికారి దృష్టికి తీసుకుని వెళ్ళగా దీనిపై నేను విచారణ చేపడతాను .. మీరు ఎటువంటి ఫిర్యాదు చేయవద్దని సముజాయించినట్లు సమాచారం. ఒక ఉన్నతాధికారే తక్షణమే జరిగిన అమానుష సంఘటనపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజాసంఘాలు అనుమానం వ్యక్తం చేస్తుంది.

# విద్యా విధానంలో సమూల మార్పులు

**విద్యార్థుల్లో పోటీ తత్వం అవసరం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**అట్టహాసంగా 'హార్వెస్ట్' విద్యాసంస్థల 22వ వార్షికోత్సవం**

ఖమ్మం విద్యావిభాగం,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః





విద్యా విధానంలో సమూల మార్పులు అవసరమని,ప్రతి విద్యార్ధి పోటీ తత్వంలో ఉత్తమ ప్రతిభ కనబరచాల్సిన అవసంర ఏర్పడిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పేర్కొన్నారు. హార్వెస్ట్ పాఠశాలలో 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఇ సోమశేఖరశర్మ, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి రవిమారుత్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... నేటి సమాజంలో పోటీతత్వం బాగా పెరిగిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా సువిశాల ప్రాంగణంలో హార్వెస్ట్ పాఠశాలను నెలకొల్పి గత 2దశాబ్దాలకు పైగా విజయవంతంగా ముందుకు వెలుతూ.... ఎంతో మందిని ఉన్నత విద్యాలయాలకు పంపిణ ఘనత 'హార్వెస్ట్' పాఠశాలకు సొంతమని అన్నారు. చక్కటి ఈ అవకాశాలను వినియోగించుకొని భవిష్యత్తు చక్కగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఇ సోమశేఖర్‌శర్మ మాట్లాడుతూ..... మారుతున్న పరిస్థితులకను గుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు.

ఒత్తిడిలోని విద్యను అందిస్తూ, బాల్యానికి భరోసాను అందించడమే 'హార్వెస్ట్' విద్యాసంస్థల అభిమతమని, పాఠశాల విద్యలో అనేక మార్పులకు సమయం వచ్చిందని "హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భారతిరెడ్డి, పలువురు ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్ వెళ్లారు. గాంధీభవన్‌లో ఆమె దరఖాస్తు చేశారు. దాదాపు వందలాది కార్లు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆమె వెంట తరలి వెళ్లారు. ఖమ్మం నగరంలో భారీ ర్యాలీతో ఆమె బయలుదేరి హైదరాబాద్ వెళ్లారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం ఇప్పటికే పెద్ద సంఖ్యలో పోటీపడుతున్నారు. రేణుకా చౌదరి, వి.హనుమంతరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం టికెట్ కోసం పోటీ పడుతున్నారు. వీరితోపాటు ఖమ్మం నగరానికి చెందిన పోట్ల నాగేశ్వరరావు తదితరులు ప్రయత్నాలు చేస్తుండగా వంకాయలపాటి రాజేంద్రప్రసాద్(రాజా) కూడా తాజాగా ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మల్లు నందిని తనకు టికెట్ కేటాయించాలని హైదరాబాదు బయలుదేరిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఆమె కు స్వాగతం పలికారు. వందల సంఖ్యలో కార్లలో ఆమెతోపాటు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

## అవును నిజమే.,కాంట్రాక్టర్ ఇష్టారాజ్యమే

అశ్వారావుపేట-దమ్మపేట మండలాల అటవీప్రాంతంలో ప్రస్తుతం నడుస్తున్న కెనాల్ కాంక్రీట్ వర్కులన్నీ గోదావరి ఇసుకతో కాకుండా.,స్థానిక వాగుల్ని వాడేస్తున్నట్లు పక్కాగా ఆధారాలు దొరికాయి. "ఓకీలక ఇంజనీర్ సార్ తన మనసులోని మాటని" చెప్పినట్లుగా.,"నిజమే.,ఈవిషయంలో గుత్తేదారుదే గుత్తాధిపత్యమని" ప్రాక్టికల్‌గా ధృవపడుతున్నది. శనివారం నాటి కొన్ని అనూహ్య పరిణామాలు ఇసుక లోగుట్టుని బయటపెడుతున్నాయి. ఈరెండు మండలాలకు చెందిన కొందరు బిఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున గుండేటివాగు ఇసుకను తోడేసి సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. కాగా ప్రభుత్వం మారిన క్రమంలో చోటుచేసుకున్న కొన్ని తాజా పర్యవసానాలతో వ్యవహారం బయట పడింది. ట్రాక్టర్లతో సేకరించి ఆ మొత్తాన్నీ ట్రక్కులకెత్తి సీతారామాలిఫ్ట్ కాంక్రీట్ అవసరాలకు మోస్తున్నట్లు బహిర్గతమైంది. ఈవిషయాన్ని అశ్వారావుపేట ఇరిగేషన్ ఎఈ కృష్ణ దృష్టికి ప్రబాతవార్త తీసుకువచ్చింది. ఇందులో నిజమెంతని అడిగితే ఆయన ఏమంటారంటే. "లేదు లేదు.,అది గోదారి ఇసుకే.,కాకపోతే ఈ బిఆర్ఎస్ వారెవరో తాము వాగుల్లోని ఇసుకను సీతారామాలిఫ్ట్‌కి సరఫరా చేస్తామని కాంట్రాక్టర్‌ని అడిగారట". ఇది ఎఈ సార్ చెప్పిన విషయం. అందులోనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరు అడిగారు ? ఎవరిని అడిగారు ? ఎప్పుడు అడిగారు ? ఏమని అడిగారు ? అనే ప్రశ్నలకు సమాధానాలను కనుక రాబట్టగలిగితే.,ఇందులో ఏం జరిగిందో తేలిపోతుంది. అంత దాకా ఎందుకు., ఫీల్డ్‌లో దింపిన ఇసుకను పరిశీలిస్తే తేలిపోదా ఏంటి. ఒకవేళ రాత్రికి రాత్రి అక్కడ ఆనవాళ్ళు లేకుండా చేసినా.,పూర్తయిన పనులపై ల్యాబ్‌టెస్ట్ చేసినా నిజాలు దాగవుకదా. కాబట్టి పెద్దసార్ చెప్పినట్లుగా అటవీ ప్రాంతాల్లో సాగుతున్న ప్రధాన పనులపై కిందిస్థాయి ఇంజనీర్ల పర్యవేక్షణ నామమాత్రమే నని.,అంతా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

**అడవుల్లో ఇసుక తీయరాదు : ఇరిగేషన్ మంత్రికి లోక్‌సభ జవాబు**

ఈసందర్భంగా ఒక ఆసక్తికర అంశాన్ని ప్రస్తావించాలి. ప్రస్తుత తెలంగాణా నీటిపారుదల మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు లోక్‌సభలో ఒక ప్రశ్న వేశారు. క్వశ్చన్ నెంబర్: 2044 పై ఆయన అడిగింది ఏమంటే.,తెలంగాణా రాష్ట్రంలోని కేంద్ర రిజర్వ్‌ఫారెస్ట్ ఏరియాలో ఇసుకను సేకరించడానికి కేంద్రప్రభుత్వం ఏదేని అనుమతులు ఇచ్చిందా ? ఇది ప్రశ్న. దీనికి మిని స్ట్రీఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లయిమేట్ ఛేంజ్ మంత్రిత్వశాఖ 12.02.2021 తేదీన జవాబిస్తూ "అసలు అలాంటిదేమీ లేదని.,ఇది చట్టవిరుద్ధమైనందున అందుకు అవకాశం కూడా ఉండదని" తేల్చి చెప్పింది. విచిత్రమేంటో గానీ నాటి ఎంపి ఈనాటి ఇరిగేషన్ మంత్రి. అదే శాఖలోగల సీతారామాలిఫ్ట్‌కి సంబంధించి అటవీ ప్రాంతాల్లో ప్రగతిలో ఉన్న సివిల్ పనులకు ఇదే అటవీప్రాంతాల్లోని వాగుల ఇసుకను వినియోగిస్తున్నట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు రావడం నిజంగా యాధృచ్ఛికమే. ఇలా ఒకటి కాదు దుమ్ముగూడెం మొదలుకుని ప్రతీ ప్యాకేజ్‌లోనూ అనేక అసమానతలు. వీటన్నింటినీ ప్రభాతవార్త ప్రజలముందుంచడం జరుగుతుంది.

## రూ.55 లక్షల విలువైన 222 కేజీల

# గంజాయి పట్టుకున్న పోలీసులు

### - వివరాలు వెల్లడించిన త్రీటౌన్ సీఐ మురళి




*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలోని పాతడిపో సెంటర్‌లో శుక్రవారం మధ్యాహ్నం త్రీటౌన్ ఎస్సై తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ఇన్నోవా బేరింగ్ నంబర్ జీజే05 ఆర్‌జీ 4223 నంబర్ గల కారులో నిషేదిత గంజాయిని తీసుకొని పోతుండగా పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఏ1గా రాజస్తాన్ రాష్ట్రం జోద్‌పూర్ జిల్లాకు చెందిన సునీల్, ఏ2గా అదే ప్రాంతానికి చెందిన సత్రాంలను అదుపులోకి తీసుకోగా, ఏ3గా ఒడిస్సాకు చెందిన సందీప్ మండల్, ఏ4గా నాసిక్ మహారాష్ట్రకు చెందిన శరతవన్ బిష్ణోయ్, ఏ5గా కైలాష్ బిష్ణోయ్‌లు పరారీలో ఉన్నట్లు చెప్పారు. అయితే ఏ4, ఏ5 ముద్దాయిల ఆదేశాల మేరకు ఏ1, ఏ2లు గత నెల 27వ తేదీన మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ఇన్నోవా బేరింగ్‌నంబర్ జీజే05 ఆర్‌జీ4223 కారులో బయల్దేరి తెలంగాణ మీదుగా ఒడిస్సాకు వెళ్లి అక్కడ అడవి ప్రాంతంలో ఏ3 వద్ద గంజాయిని కొనుగోలు చేసి అదే వాహనంలో గురువారం ఉదయం 9 గంటలకు బయల్దేరారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు సమయంలో త్రీటౌన్ ఎస్సై తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏ1, ఏ2 లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చామన్నారు. 14 రోజుల రిమాండ్ విధించారు. అయితే ఈ దాడుల్లో 2 కేజీల బరువు ఉన్న 110 ప్యాకెట్లు అనగా 222 కేజీల బరువు ఉన్న గంజాయిని పట్టుకున్నామని, వీలి విలువ రూ.55 లక్షల 59 వేల 500 ఉంటుందని అన్నారు. వీటితో పాటు ఒక ఇన్నోవా కారు, రెండు ఫోన్లు, రూ.1800 నగదును పట్టుకున్నామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి







### -నగరమేయర్ పునుకొల్లు నీరజ

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. శనివారం ఖమ్మం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మేయర్ అధ్యక్షతన, కమీషనర్ ఆదర్శ్ సురభి సమక్షంలో చేపట్టారు. సమావేశంలో ఇండస్ట్రియల్, కమర్షియల్ ఉపయోగార్థం నుండి నివాసయోగ్యం ఉపయోగార్థం కొరకు మార్పునకు సంబంధించి 6 అంశాలకు ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు సమర్పించడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సానిటేషన్ కమ్ మల్టీ పర్పస్ వర్కర్లకు వేతన పెంపుకు పరిపాలన అనుమతుల కొరకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పారితోషకం చెల్లింపు, రిటైర్డ్ తహసిల్దార్, ఎంవిరాన్మోంట్ ఇంజనీర్, హార్టికల్చర్ ఉద్యోగుల సేవలు పొడిగింపు, కమీషనర్ క్యాంపు కార్యాలయం అద్దె చెల్లింపు, డిఆర్‌ఎఫ్ సిబ్బంది కాల పరిమితి పొడిగింపు, వాణిజ్య ప్రాంతాలలో దుకాణాల నుండి చెత్త, భారీ ఘన వ్యర్థాల సేకరణ టెండర్ల ఆమోదం తదితర అంశాలపై కౌన్సిల్ చర్చించి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ.. పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నగరంలో కుక్కల బెడదపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు ప్రతిరోజు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేటర్లు తెలిపిన సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి, పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. కుక్కలకు స్టెరిలైజ్ చేసి, యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేసి, తిరిగి తెచ్చిన ప్రాంతంలోనే వదిలేయాలని నిబంధనలు ఉన్నట్లు తెలిపారు. 2021 సంవత్సరంలో 1830, 2022 సంవత్సరంలో 1115 కుక్కలకు స్టేరిలైజ్ చేయగా, 2023 సంవత్సరంలో 2600 కుక్కలకు చేసినట్లు, ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ కుక్కలకు చేయనున్నట్లు తెలిపారు. ఎస్డీఎఫ్ క్రింద ప్రభుత్వం రూ.50 కోట్లు మంజూరు చేయగా రూ.22 కోట్ల పనులు పూర్తయినట్లు, ఇంకనూ ప్రారంభం కాని పనుల విషయమై. ప్రభుత్వ అనుమతులు పొందిన పిదప చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. 2014 సంవత్సరంలో వినియోగం ప్రకారం అమృత్ ద్వారా త్రాతునీటి సరఫరా పనులు చేసినట్లు, ఇప్పుడు అమృత్ పథకం ద్వారా రూ.200 కోట్లు వస్తాయని, విలీన గ్రామాలు, పైప్‌లైన్ లేనిచోట, గ్యాప్స్ ఉన్న చోట పనులు పూర్తిచేయనున్నట్లు ఆయన అన్నారు. 18 ఈఎల్‌ఎస్‌ఆర్‌లకు గాను బాలపేట మినహా అన్ని చోట్లా పనులు పూర్తయినట్లు తెలిపారు. ప్రతిరోజు తాగునీటి సరఫరాకై అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. అవుట్ సోర్సింగ్ వర్కర్ల గురించి కౌన్సిల్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. కూల్చివేతల గురించి నోటీసులు ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో 25 చోట్ల రూ.45కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్, సిసి కెమెరాలతో రక్షణ చర్యలు చేపట్టామన్నారు. పీఓటి అతిక్రమణలు ఉన్నవారికి ఇంటి నెంబర్ల విషయమై చర్యలు చేపడతామన్నారు. ఉద్యోగుల జాబితా ఆయా కార్పొరేటర్లకు అందజేస్తామన్నారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రతి సమస్యపై పరిశీలించి, చర్యలు తీసుకుంటామని కమీషనర్ అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సిహెచ్.స్వామి, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని ప్రైవేటు ఎలక్ట్రీషియన్ ఫెడరేషన్ సంఘం బలోపేతానికి అందరూ కృషి చేయాలని తెలంగాణ టెక్నికల్ అండ్ ప్రైవేటు ఎలక్ట్రీషియన్ ఫెడరేషన్ దుమ్ముగూడెం మండలం అధ్యక్షుడు వయపూడి సూరిబాబు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఆ సంఘ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని, యూనియన్ నిబంధనలను పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాజు, కార్యదర్శి వందవాసు రాము, జిల్లా కోశాధికారి ముక్కెర రాంబాబు, సభ్యులు సాగర్, కరుణాకర్, అబ్బులు, ప్రభాకర్, పృధ్వీ, రామకృష్ణ, భద్రం, రాజేష్, పలువురు ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

*వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త:*

వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో 6 సంవత్సరాల మైనర్ బాలిక పట్ల సుమారు 70 సంవత్సరాల వయస్సు గల చెరుకూరి లాలయ్య అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక తండ్రి వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు వైరా పోలీసులు గొల్లెనపాడు గ్రామానికి చెందిన చెరుకూరి లాలయ్యపై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేశారు.

## మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన జోగేశ్వరరావు

*దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:*



మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శనివారం భద్రాచలం వచ్చిన సందర్భంగా ఈయనను మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు మర్యాధ పూర్వకంగా కలిశారు. రానున్న పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా భద్రాచలంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజి చైర్మన్ రావు జోగేశ్వరరావు మర్యాధ పూర్వకంగా కలిసి దమ్మపేట మండంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. హరీశ్‌రావుతో కలిసి భద్రాచలం శ్రీ సీతారమచంద్రస్వామివారిని దర్శించుకున్నారు.

## డ్రిసిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

శ్రీరామచంద్ర ఆర్ట్స్, అండ్ సైన్స్, కాలేజ్ నందు ఇంటర్నేషనల్ క్యాన్సర్ డే సందర్భంగా క్యాన్సర్ నిర్మూలనపై డిస్ట్రిక్ట్, లీగల్, సర్వీస్, అధారిటీ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయమూర్తులు క్యాన్సర్‌పై వివిధ రూపాల్లో ఉన్న క్యాన్సర్ నిర్మూలన గురించి ముఖ్యంగా మహిళలు గర్భాసయ్య చెస్ట్ క్యాన్సర్ అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సంతోష్ మాట్లాడుతూ .. టొబాకో ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, రోజువారి మినిమం ఎక్సర్‌సైజ్ చేయాలని ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని, సంతోష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒక హృదయం స్వచ్ఛంగా సంస్థ ప్రెసిడెంట్ మిట్టకంటే సంజీవరెడ్డి పర్యావరణ పరిరక్షణకై వారు వివరిస్తూ మొక్కలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ సెక్రటరి, గౌరవ న్యాయమూర్తులు భానుమతి, బార్ అసోసియేషన్ ప్రిసిడెంట్‌లు, సీనియర్ లాయర్లు, శ్రీరామచంద్ర ఆర్ట్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.




# కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని



భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## భద్రాచలం - చర్ల ప్రధాన రహదారికి మరమ్మత్తులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం టూ చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం నుండి ఆర్ అండ్ బీ అధికారులు శనివారం రహదారి మరమ్మత్తు పనులు చేపట్టారు. ఇటీవల ఆర్ అండ్ బీకు చెందిన ప్రధాన రహదారిపై అక్కడక్కడ గుంతలు ఏర్పడి పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో తూరుబాక గ్రామం నుండి మరమ్మత్తు పనులను ఆర్ అండ్ బీ శాఖ అధికారులు శనివారం చేపట్టారు. ఇటీవల కాలంలో ఇసుక లారీలు అధికంగా తిరగడం వల్ల రహదారి గుంతల మయంగా మారింది. రహదారి మరమ్మత్తులు చేపట్టడంపై పలువురు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

## మహబూబాబాద్ ఎంపీ సీటు కోసం కుంజా ధరఖాస్తు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి టిక్కెట్ కొరకు భద్రాచలం డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు కుంజా శ్రీనివాస్ శనివారం గాంధీభవన్‌లో ధరఖాస్తు చేసుకున్నారు. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో మహా కూటమి నుండి సీపీఐ తరుపున కుంజా శ్రీనివాస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో సుమారు 4లక్షల ఓట్లు ఆయనకు లభించాయి. ఈ సందర్భంగా కుంజా శ్రీనివాసరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అదిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలు ఉన్నారని, గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం తనకు ఉందని, కాంగ్రెస్ అధిష్టానం తనకు టిక్కెట్ కేటాయిస్తే తప్పకుండా మహబూబాబాద్ పార్లమెంట్ గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లాల్‌కృష్ణ అధ్వానికి భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప ప్రధాని, అయోధ్య రామ మందిరం కోసం తన సరస్వాన్ని ధారబోసిన లాల్ కృష్ణ అద్వానీకి భారతరత్న ప్రకటించిన సందర్భంగా వారికి భద్రాచలం మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పెంటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ సభ్యుడైన దంతోజుఏకాంబరం అనారోగ్యంతో ఇబ్బందులు పడడంతో వారి కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు నరసింహ చారి చేతుల మీదుగా రూ.5వేలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, అధ్యక్షుడు ఏ.మధుసూదన చారి, ఉపాధ్యక్షులు ఇల్ల సత్యనారాయణ, సహాయ కార్యదర్శి చాట్ల శ్రీను, కోశాధికారి కదర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారులు

### -ఘనంగా రాహుల్ కల్చరల్ అండ్ ఎడ్యుఫెస్ట్ వేడుకలు

చర్ల ప్రభాతవార్త:



రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో శనివారం నిర్వహించిన కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన నృత్యాలు దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన నేతల వేషదారణలో చిన్నారులు బళా అనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వర్మరాజు మాట్లాడుతూ.. పిల్లలకు చదువుతో పాటు వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. రాహుల్ చిన్నారులు విజ్ఞానం యొక్క విలువలను సహజ వనరుల ప్రాముఖ్యత గిరిజన నృత్యాలు రైతు పడుతున్న కష్టాలు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే స్కిట్స్ పలువురిని అలరించాయి. పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డిన్ కుమార్ ప్రతిభాలు కార్యక్రమాన్ని అందుబాటులో లేకున్నా వారి సందేశాన్ని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సభా పూర్వకంగా వినిపించారు. ఇంతటి కార్యక్రమాన్ని ఘణ విజయంగా పూర్తి చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ వర్మరాజును, ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.



## శ్రీరామనవమి జరుపుకునే పెద్ద బావి రోడ్ నెంబర్ వన్ దగ్గర గోటి తలంబ్రాల కార్యక్రమం

చర్ల ప్రభాతవార్త:



భద్రాచలంలో ప్రతి సంవత్సరం జరిగే వేడుక శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని దర్మాజాగరణ సమితి జిల్లా సహ ప్రముఖ మెడూరి సుబ్రమణ్యం, ప్రవీణ్ నగర కార్యవాహ ఈ సంవత్సరం చర్ల కేంద్రంగా పలుచోట్ల గోటి తలంబ్రాలు ఇచ్చి శ్రీరామనవమికి అవి రాముల వారి సన్నిధికి చేర్చాలని, సామూహికంగా కలిసి శ్రీ రామ జపం చేసుకుంటూ గోటి తలంబ్రాలు వొలవాలని సూచన చేశారు. రామకోటి రాయటానికి పుస్తకాలు ఇచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమం పాత చర్ల ఆంజనేయ స్వామి గుడి దగ్గర, ప్రతి సంవత్సరం శ్రీరామనవమి జరుపుకునే పెద్ద బావి రోడ్ నెంబర్ వన్ దగ్గర ఈ కార్యక్రమం జరిగింది. భక్తులు వీర్రాజు రోడ్ నెంబర్ వన్ కమిటీ, గోరంట్ల వెంకటేశ్వరరావు, దల్లిసత్యనారాయణ, శోభన్, గొంది ప్రసన్న కుమారి, పెద్దాడ ఆశాలత, కందాల లలిత భార్గవి, కుక్కడపు సాహితి, పాసి కంటి శ్రీదేవి, బొజ్జ రాధిక, పుల్లారెడ్డి భద్రాచలం, బీజేపీ సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య, వలబోజు సుదర్శన చారి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

### -సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని, ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేద్దామని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సా రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం భద్రాచలం మండల ఎంఈఓ సమ్మయ్యకు సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలలుగా చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గత రెండు నెలలుగా కార్మికలుకు ఇవ్వవలసిన జీతాలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులు పనిచేస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కూడా సమ్మె నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు పి.శివమ్మ, ఎం.రాజేశ్వరి, ఎం.సత్యవేణి, సిహెచ్.రమాదేవి, సిహెచ్.దమయంతి, అక్కల జ్యోతి, లక్ష్మి, నాగమణి, సుధా తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో ప్రజలు మనతోనే ఉంటారు

- కొత్తగూడెంలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం
- పాల్గొన్న ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి







*కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:* ప్రజలు ఈసారి రానున్న ఎన్నికల్లో మనతోటే అండగా ఉంటారని, పోరాటాల పురిటిగడ్డ మన కొత్తగూడెం అని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఆర్ఎస్ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేండ్లలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఔన్నత్యాన్ని నిలబెట్టామని అన్నారు. రైతుబంధు అనేది ప్రపంచంలోనే గొప్ప స్కీం అని, తక్కువ సమయంలో కరెంట్, సాగు, తాగునీటి కష్టాలను తీర్చుకున్నామన్నారు. అనేక అభివృద్ధి, సంస్కరణ కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని, కాంగ్రెస్ విష, ఉన్మాద ప్రచారాలతో ప్రజలను కొంత తప్పుదోవ పట్టించారన్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను ప్రజల్లో ఎతినత చూపుదామని, దీనికై ప్రతీ కార్యకర్త నడుం బిగించాలని అన్నారు. రానున్న ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మనవెంటే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సనర్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్యలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ బిల్లులు కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పంపించాలి




*మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త*

మిషన్ భగీరథ నల్లాల బిల్లులను కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు పంపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు, బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు పిలుపునిచ్చారు. శనివారం ఇంటింటికి వివరాలు సేకరిస్తున్న మున్సిపల్ సిబ్బందిని మిషన్ భగీరథ బిల్లులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర నష్టానికి గురైయ్యారన్నారు. మిగులు బడ్జెట్‌తో మొదలైన తెలంగాణ రాష్ట్రం అప్పుల కుంపటిగా మారిందన్నారు. ఇంటింటికి భగీరథ నల్లాలు ఉచితంగా ఇస్తున్నామంటూ నమ్మబలికి డబ్బులు చెల్లించే విధంగా బ్యాంకులతో ఒప్పందాలు చేసుకోవడం కేసీఆర్ మోసానికి నిదర్శనం అన్నారు. మిషన్ భగీరథ పైపుల వల్ల రోడ్లు, డ్రైనేజిలు ద్వసం అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోజరిగిన ప్రతి పనిని ఆంధ్రా గుత్తేదార్లకు ఇచ్చిన కేసీఆర్ కుటుంబం ప్రజలను వంచించిందన్నారు. మిషన్ భగీరథ డబ్బులు మొత్తం కేసీఆర్ కుటుంబం ఆస్తులు అమ్మి కట్టాలన్నారు. తెలంగాణలో ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందని ఆరు గ్యారెంటీల పథకాలు ప్రతి గడపకు చేరుతాయన్నారు. యువ నాయకులు, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అనుక్షణం ప్రజల కోసం పాటుపడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. వారి నాయకత్వంలో వచ్చే పట్టభద్రులు పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. తోట సురేష్, మేనక రామరాజు, గుందోజు ఉమ, భారతమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నెలవు జనగామలోని దయానిలయం చౌరస్తా



*జనగామ టౌన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :* జనగామలోని హన్మకొండ రోడ్డులోగల దయానిలయం-పోలీస్‌క్వార్టర్స్ దగ్గరలోని నేషనల్ హైవే రోడ్డుపై ఏర్పడిన గుంత చాలాకాలంగా పూడ్చకుండా అలాగే ఉంది. దీనిని మున్సిపల్ అధికారులు గానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ ఎవరూకూడా పట్టించుకోకపోవడంతో వాహనచోదకులకు ప్రమాదఘంటిలు మోగిస్తున్నాయి. ఇదే ప్రాంతంలో గడిచిన కొద్దిసంవత్సరాల నుంచి కొంతమంది ప్రమాదవశాత్తు మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయి.అయినా కూడా ఆర్ అండ్ బి అధికారులు కానీ మున్సిపల్ అధికారులకు కానీ అలసత్వం ప్రదర్శిస్తూ ఈ గుంత పూర్చకపోవడం వలన రాత్రి సమయాల్లో ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. తాజాగా శనివారం పాలకేంద్రం ప్రాంతానికి చెందిన హరిభూషణ్ అనే వ్యక్తి మధ్యాహ్నం భోజన విరామ సమయానికి తన పనులు ముగించుకొని తన గృహానికి వెళ్లే సమయంలో ఈ గుంతలోపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే ఈ సమస్యపైన స్పందించి ఆ గుంతపూడ్చి బీటీరోడ్డు వేయగలరని ఈ రోడ్డుగుండా ప్రయాణించే వాహన చోధకులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## నేటి నుంచి బెల్గావి ఎక్స్‌ప్రెస్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:* గతంలో మణుగూరు నుంచి రాకపోకలు సాగించిన బెల్గావి ఎక్స్‌ప్రెస్‌ను ప్రస్తుతం భద్రాచలం రోడ్ కొత్తగూడెం వరకు పరిమితం చేశారు. శనివారం బెల్గావిలో బయలుదేరిన రైలు సికింద్రాబాద్, ఖాజీపేట మీదుగా ఆదివారం ఉదయం 11.30 గంటలకు భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది. ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు బయల్దేరి ఖాజీపేట, సికింద్రాబాద్, లింగంపల్లి స్టేషన్ల మీదుగా బెల్గావి వెళ్తుంది. కాజీపేట భద్రాచలం రోడ్ మధ్యలో వరంగల్, కేసముద్రం, మహబూబాబాద్, డోర్నకల్ స్టేషన్లలో ఆగుతుంది. కాగా ఈ నెల 4 నుంచి మార్చి 1వ తేదీ వరకు ఈ రైలును నడిపించేందుకు రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిస్థితులు అనువుగా ఉంటే మరోసారి పొడిగించే అవకాశం ఉంది.

## యువతి అదృశ్యంపై కేసు నమోదు

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:* కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీలైన్ వద్ద నుంచి గుగులోత్ ఉష అనే 19 సంవత్సరాల యువతి కనపడటం లేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జనవరి 25వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుంచి కనపడటం లేదని, ఆచూకీ తెలిసిన వారు త్రీటౌన్ సీఐ - 8712682025, ఎస్సై - 8712682028, హెడ్ కానిస్టేబుల్ - 9246567818, కొత్తగూడెం డీఎస్పీ - 8712682005 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ప్రజలు పరిశుభ్రతను పాటించాలి

-ప్రజలకు అవగాహన కల్పించిన సంపూర్ణ సురక్ష మేనేజర్ రమేష్

*మహబూబాబాద్/చిన్నగూడూరు, ఫిబ్రవరి3,ప్రభాతవార్త*



ప్రజలందరు ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రి సంపూర్ణ సురక్ష మేనేజర్ రమేష్ సూచించారు. శనివారం మండలంలోని జయ్యారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి దాసు అధ్యక్షతన వైఆర్ జి లింక్ వర్కర్స్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో విలేజ్ లెవల్ లోకల్‌బాడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ హెచ్‌ఐవి ఎయిడ్స్ హెపటైటిస్ బి, సి, టిబి ఎస్టిఐ సుఖ లైంగిక వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో హెచ్‌ఐవి బారిన పడకుండా వారికి దిశానిర్ధేశం చేశారు. హెచ్‌ఐవి నాలుగు రకాలుగా వస్తుందని తల్లి నుండి బిడ్డకు, అసురక్షితమైన రక్తంతో, ఒకరు వాడిన సూదులు మరోకరు వాడడం, పరాయి వ్యక్తులతో లైంగిక సంబంధం తద్వారా వ్యాది వ్యాప్తి చెందుతుందన్నారు. యువకులు క్షణిక సుఖాల కోసం జీవితాన్ని పాడు చేసుకోవద్దన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు హెచ్‌ఐవి పరీక్ష చేయించుకోవాలని వ్యాది సంక్రమిస్తే మందులు వాడాలని, పౌష్టిక ఆహారిన్న తీసుకోవాలని తెలిపారు. హెచ్‌ఐవి ఉన్న వారి పట్ల చిన్నచూపుతో చూడొద్దని అలా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలతో పాటు రూ.2లక్షలు లేదా 2సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్లు సంధ్య, విజయ, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

*చంద్రుగొండ, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అనారోగ్యంతో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి... తిప్పనపల్లి యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కే.అబ్రహాం (56) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శనివారం ఆరోగ్యం నిలకడగా లేకపోవడంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం వాసి. ఉపాధ్యాయుని మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు సంతాపాన్ని ప్రకటించారు.

## రాజేష్‌నాయక్‌పై పోలీస్‌కేసు రాజ్యాంగ విరుద్ధం



*చంద్రుగొండ, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

గిరిజన హక్కులను కాలరాస్తూ ప్రశ్నించినందుకు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అద్యక్షుడు రాజేష్ నాయక్‌పై పోలీసు కేసు రాజ్యాంగ విరుద్ధం, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బేషరతుగా కేసును ఎత్తివేయాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బందిస్తామని బొర్రా సురేష్ అన్నారు. చంద్రుగొండ మండల కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో జై ఆదివాసీ యువశక్తి అధ్యక్షుడు బొర్రా సురేష్ మాట్లాడుతూ... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేస్తున్న శిరీష గతంలో భద్రాచలంలో అడిషనల్ డీఎంహెచ్‌వోగా పనిచేసిన డాక్టర్ దయానందస్వామిని అక్రమంగా తొలగించి అడిషనల్ డీఎంహెచ్‌వో పదవిని గుంజుకొని ఆమె పాల్పడిన అవినీతి అక్రమాలపై విచారణ చేయించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ మోహన్ నాయక్, ఎండీ ఫజల్, రంగానాయక్, రాందాస్ రాథోడ్, దారావత్ కృష్ణానాయక్‌లు పాల్గొన్నారు.

## ఎస్సై జీవన్‌రాజును సన్మానించిన రజకసంఘం నాయకులు



*జూలూరుపాడు, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు నూతన ఎస్సైగా ఇటీవల నూతన బాధ్యతలు స్వీకరించిన జీవన్‌రాజును శనివారం రజకసంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్మంలో జిల్లా రజకసంఘం నాయకులు ధర్మరాజుల వెంకటనారాయణ, రజక సంఘం పెద్దలు నిమ్మటూరి ముతనతయ్య, శంకర్‌రావు, కనకయ్య, ధర్మరాజుల సత్యనారాయణ, నరసింహారావులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిందించి మంచిపేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలి

### - వీడ్కోలు సభలో పలువురు ఉపాధ్యాయులు



*జూలూరుపాడు, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

విద్యార్థులకు, నాణ్యమైన విద్యను అందించి మండలాన్ని జిల్లాలో ఉన్నత స్థాయిలో నిలిపి మంచిపేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని పలువురు ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. మండలంలోని పెద్దతండా పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం జరిగింది. మండలానికి బదిలీపై వస్తున్న ఉపాధ్యాయులను స్వాగతించారు. బదిలీపై వెళ్తున్న పడమటి నర్సాపురం కాంప్లెక్స్ హెచ్‌ఎం దుర్గాప్రసాద్, మండల నోడల్ అధికారి బాలాజీ, ఎంఈవో వెంకట్, హెచ్‌ఎంలు నాగేశ్వరరావులకు పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వచ్చిన నోడల్ అధికారి జుంకీలాల్, సంజీవరావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం సుభద్ర, విజయలను స్వాగత సత్కారం చేశారు.

## అటవీ అభివృద్ధి కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన



*జూలూరుపాడు, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

అటవీ ప్రాంతంలో సహజ అడవులు నీటి కుంటలు, ప్లాంటేషన్లు గడ్డి మైదానాలు అడవి జంతువుల కదలికలు తదితర అంశాలపై వనదర్శిని కార్యక్రమం ద్వారా స్థానిక సెయింట్ ఆంటోనీ పాఠశాలలోని 6,7,8 తరగతుల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాపకొల్లు అటవీ ప్రాంతానికి విద్యార్థులను స్వయంగా తీసుకెళ్లి అటవీ ప్రాంతాలను చూపించి అవగాహన కల్పించారు. కొత్తగూడెం ఎఫ్‌డీవో కోటేశ్వరరావు, రేంజ్ పరిధిలోని కనకగిరి ఆర్‌ఎఫ్ అటవీ జాతులు సంచారం గురించి తిరిగి చూశారు. నర్సరీని తనిఖీ చేసిన అనంతరం ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌వో ప్రసాదరావు, డీఆర్‌వో ధనలక్ష్మీ, లక్ష్మీనర్సు, మల్లయ్య, నరసింహారావు, విజయలక్ష్మీ, కిషన్, జనతా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## టీఎస్ఎస్‌టీఎఫ్ ఫోరం పరీక్షలో త్రివేణి విజయకేతనం

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో శనివారం జరిగిన తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం జిల్లాస్థాయిలో నిర్వహించిన పదవ తరగతి సోషల్ బిట్స్ పరీక్షలో త్రివేణి సరస్వతి క్యాంపస్‌కు చెందిన విద్యార్థి సాయిహర్షన్ మొదటిస్థానం సంపాదించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారీ, ఫోరం అద్యక్షుడు తారాసింగ్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్‌లు పాల్గొన్నారు.

## మృత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్‌రెడ్డి

*మరిపెడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్త*

మండలంలోపి వెంకంపాడు మాజీ ఉపసర్పంచ్ తప్పెట్ల రామలింగం తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట గుగులోతు రాజు, పాక, రమేష్, మహేష్, సురేష్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## రేపు జిల్లాస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు


*కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం త్రీ ఇంక్లైన్‌లోని తెలంగాణ క్రీడా మైదానంలో ఈ నెల 5వ తేదీన సోమవారం నాడు అండర్ 17 బాలబాలికల జిల్లాస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో 12, 15, 17 సంవత్సరాల బాలబాలికలకు వివిధ కేటగిరిలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివరాలకు కాశీహుస్సేన్ - 8309529743 సంప్రదించాలని కోరారు.

## ఎల్‌కే అద్వానీకి భారతరత్న ప్రకటన పట్ల హర్షం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*



భారత ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి భారత ప్రభుత్వం భారతరత్నను ప్రకటించిన నేపద్యంలో జిల్లా బీజేపీ అద్యక్షులు కేవీ రంగాకిరణ్ హర్షం ప్రకటించారు. రథయాత్రల ద్వారా బీజేపీ పార్టీ శ్రేణులను చైతన్యపర్చడంలో వారి పాత్ర మరువలేనిదని, దేశంలోని హిందువులందరినీ ఏకం చేస్తూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్‌తరాలకు అందించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. బీజేపీ పార్టీని రెండు సీట్ల నుంచి అధికారంలోకి వస్తామని, విశ్వాసాన్ని కలిగించడంలో సఫలీకృతులయ్యారని, వారు ఇచ్చిన మనోధైర్యంతో బీజేపీ నేడు అధికారంలోకి అవడం జరిగిందని అన్నారు.

## ఐఎన్‌టీయూసీ నేత రజాక్‌కు సన్మానం



*కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

సింగరేణి ప్రాతినిధ్యకార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎండీ రజాక్‌ను చుంచుపల్లి ప్రకండ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ తరపున మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు హిందూ దేవాలయాలకు, ఏరియాలలో నిర్వహించే గణేష్ మంటపాలకు చేసినటువంటరి సహాయ సహకారాలకు వారికి సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 19న అవిశ్వాస తీర్మానంపై సమావేశం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీపై 22 మంది కౌన్సిలర్లు ఇటీవల అవిశ్వాస తీర్మానం కోరుతూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ బీమా శ్రీవల్లి సారథ్యలో 22 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి ప్రతిపాదిత అవిశ్వాస తీర్మానం కాపీని కలెక్టర్‌కు అందజేసిన విషయం తెలిసిందే. అభివృద్ధి కార్యక్రమాలు, తమ వార్డుల్లో జరిగే కార్యక్రమాలు, నిధుల గురించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ఏకపక్షంగా చైర్‌పర్సన్ వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు అందరూ ముకుమ్మడిగా అవిశ్వాస తీర్మానానికి పూనుకున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 46 ప్రకారం ఈ తీర్మానం చేశారు. ఈ మేరకు ఈ నెల 19వ తేదీన ఉదయం 11 గంటలకు కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం పరిశీలనపై సమావేశం ఉంటుందని, ప్రతిపాదించిన 22 మంది కౌన్సిలర్లు హాజరుకావాలని ఈ మేరకు కలెక్టరేట్ నుంచి సమాచారం అందించారు.

# అంగరంగ వైభవంగా....

# ప్రకాశం స్టేడియంలో వెంకటేశ్వర స్వామి కల్యాణం, పుష్పయాగం



- కల్యాణ క్రతువును జరిపించిన చిన్నజియర్‌స్వామి



## - వేలాదిగా తరలివచ్చిన భక్తజన

కొత్తగూడెం, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:

అంగరంగ వైభవంగా... కన్నుల పండువగా.. అశేష భక్తజన సందోహం మధ్య శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. జిల్లాకేంద్రంలోని కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో వికాస తరంగిణి కొత్తగూడెం, భక్తాగ్రేసా మిత్రబృందం ఆధ్వర్యంలో శనివారం రాత్రి వేలాదిగా తరలివచ్చిన భక్తజనం నడుమ కల్యాణ క్రతువును జరిపించారు. ఇది చూసిన భక్తజనం కనులారా తిలకించి పులకించిపోయారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం, పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వాహక కమిటీ అధ్యక్షుడు డాక్టర్ విజయ్‌కుమార్ సమక్షంలో జరిపించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజియర్ స్వామి మంగళా శాసనములతో వారి సమక్షంలో జియర్ స్వామి అర్చక వేద పండితులచే ఈ కార్యక్రమం జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణలతో కొత్తగూడెం పట్టణం అంతా మారుమోగిపోయింది. భక్తుల సౌకర్యార్ధంగా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం స్వామివారి తీర్ధప్రసాదాలును అందించారు. వైకుంఠంలో ఉన్న స్వామివారిని కనులారా తిలకించినట్లు భక్తులంతా పరవసించిపోయారు.




# ప్రాణాలు కాపాడే వైద్యులు దైవంతో సమానం : కొత్వాల



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికే సైతం వైద్యం చేసి ప్రాణాలు కాపాడే వైద్యులు దైవంతో సమానమని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం మహిళా డాక్టర్ల దినోత్సవం సందర్భంగా కొత్వాల ఆధ్వర్యంలో మహిళా వైద్యులను సన్మానించారు. స్థానిక పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో జిల్లా వైద్యాధికారి శిరీషతో పాటు మహిళా డాక్టర్లను శాలువ, బొకేలతో కొత్వాలను సత్కరించారు. కరోనా కాలంలోకూడా మహిళా డాక్టర్లు తమ ప్రాణాలు పణంగా పెట్టి ఎటువంటి భయాందోళనలు చెందకుండా ఎంతో మంది ప్రాణాలు కాపాడారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ సరళ, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ లావణ్య, డాక్టర్ నిషి, హిమబిందు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్యలు పాల్గొన్నారు.

# తాళ్లూరి పంచాక్షరయ్యను కలిసిన మాజీ మంత్రి హరీష్‌రావు



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్యను మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.



భద్రాద్రి జిల్లా పర్యటనకు వచ్చిన హరీష్‌రావు ఇరవెండిలోని పంచాక్షరయ్య నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించారు. అనంతరం తాజా రాజకీయ పరిస్థితులను చర్చించారు. హరీష్‌రావు వెంట ఎంపీలు మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాల్లో వైద్యశిబిరాలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పర్ణశాల పీహెచ్‌సీలో ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామాలైన ములకనాపల్లి, పైడిగూడెం గ్రామంలో పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా. రేణుకారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిభిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఇంటింటికి సర్వే చేసి జ్వర పీడితులను గుర్తించారు. వైద్యశిభిరాల్లో 69 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధిపై గ్రామస్తులకు అవగాహన



కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ అనసూర్య, హెచ్‌ఎస్ నాగేశ్వరరావు, ఏఎస్‌ఎంలు సావిత్రి, నర్సమ్మ, పలువురు ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు పదవీకాలంలో ప్రజలకు చేసే సేవలే ముఖ్యం: కొత్వాల



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 3 - ప్రభాతవార్త:

ప్రజాప్రతినిధులు పదవీకాలంలో ప్రజలకు చేసే సేవలే ముఖ్యం అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని సూరారం నరగామంలో ఇటీవల పదవీకాలం ముగిసిన పంచాయతీ పాలకవర్గం సభ్యులను సన్మానించారు. నాగారం సర్పంచ్ బానోత్ రాజా, ఉప సర్పంచ్ తోకల చందులతో పాటు పాకలవర్గం సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ... ప్రజలు ఎంతో నమ్మకంతో తమను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ రాజా, ఉప సర్పంచ్ తోకల చందు, సెక్రటరీ దుర్గారావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, పెద్దమ్మతల్లి దేవాలయం డైరెక్టర్ కాటారపు ఆదినారాయణ, కందుకూరి రాము, దారా చిరంజీవి, కాటారపు నర్సయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

మహబూబాబాద్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు బోధించారు. ఎంఈవోగా రోహిత్, హెచ్.ఎంగా వెంకటవర్షిత్, ఉపాధ్యాయులుగా శ్రీప్రియ, తనుశ్రీ, స్వప్న, లాస్య, టెర్లినా, అసిఫా, అక్షయ, నిత్యశ్రీ, మమత, రవళి, జ్ఞానేశ్వరి, పల్లవి, చరణ్, శివ, పి.చరణ్, చందు,జశ్వంత్ లు బోధించారు. ^డ ప్రధానోపాధ్యాయులు గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను, ప్రతిభను పెంపొందించుటకు, వారిలో ప్రేరణ కల్గించుటకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.



# భద్రాచలం ప్రజలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటాం

(మొదటి పేజీ తరువాయి..)

సన్నాహక సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హరీష్‌రావు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని, కేసీఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందని అన్నారు. కేసీఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డికి సీఎం పదవి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రస్థావనలో పూల బాటలు, ముళ్లబాటలు ఉన్నాయన్నారు. ఉద్యమ సమయంలో కేవలం పది స్థానాలకే పరిమితమైన పార్టీ రాష్ట్ర అవతరణ అనంతరం రెండు పర్యాయాలు అధికారాన్ని చేపట్టిందని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రాష్ట్రం అప్పు రూ.3.87లక్షల కోట్లు అయితే 7లక్షల కోట్లని సీఎం రేవంత్‌రెడ్డి గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తి కాకుండానే 14వేల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు.

కారుకు కేవలం స్పీడ్ బ్రేకర్ అడ్డం వచ్చిందని, రెట్టింపు ఉత్సాహంతో మళ్ళీ వస్తుందని, భవిష్యత్తు మనదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ముందుంది ముసళ్ళ పండుగ అని ఉద్ఘాటించారు. పార్టీ అధినేత కేసీఆర్ వెనకడుగు వేసే నాయకుడు కాదని, 60 ఏండ్ల రాష్ట్ర సాధన కలను నెరవేర్చారని తెలిపారు. పోరాటం ఆయనకు కొత్తేమీ కాదని అన్నారు. అధికారంలో ఉండడం కన్నా .. ప్రతిపక్షంలో ఉండి పోరాడిన అనుభవమే కేసీఆర్‌కు ఎక్కువ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో అబద్ధాలు.. అసెంబ్లీలో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చింది 6 గ్యారెంటీలు కాదని, మెనిఫెస్టోలో ఉన్నది 420 గ్యారెంటీలు అని, ఈ గ్యారెంటీలు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితే అమలవుతాయన్న మాట ఇప్పుడు చెప్తున్నారు కానీ, మొన్న జరిగిన ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జి పార్లమెంట్ సమావేశం సాక్షిగా 30 పార్లమెంట్ అసెంబ్లీ సీట్లు గెలిచినా గొప్పేనని అన్నారని, 30 సీట్లతో ప్రధానమంత్రి ఎలా అవుతారని, అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినవన్నీ అబద్ధపు హామీలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేవరకు ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని అన్నారు. ఎన్నికల ముందు బీజేపీకు బీఆర్ఎస్‌కు బీ టీం అని ప్రచారం చేశారని, మేము అధికారంలో ఉన్నప్పుడు అధాని తెలంగాణ గడ్డ తాకనివ్వలేదని, అధికారంలోకి రాగానే ప్రధానమంత్రి మోడీతో సమావేశమై తెల్లారే అధాని పెట్టుబడులకు తెలంగాణ వచ్చాడని, అదేవిధంగా తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులన్ని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించారని, రాష్ట్రంకు సంబంధం లేకుండా తీసుకుని వెళ్ళి కేంద్రంలో చేతిలో పెట్టారని, మేము ఇద్దరు తెలంగాణ ఉద్యమకారులకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ దాఖలు చేసి గవర్నర్‌కు పంపితే, వాటిని తిరస్కరించింది కానీ, కాంగ్రెస్ పార్టీ వాళ్ళ ఒక పార్టీ అధ్యక్షుడికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇస్తే తక్షణమే సంతకం పెట్టి స్వాగతించిందని, ఇక్కడ ఎవరు బీజేపీకు బీ టీంగా వ్యవహరిస్తుందో ప్రజలు అర్థం చేసుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలను ఓడించింది కేవలం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే అది అర్థం చేసుకోవాలన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అంటూ ఎన్నో హామీలు ఇచ్చారని, వాళ్ళు తెచ్చిన మార్పులు కరెంటు కటింగ్‌లు, ఇప్పటి వరకు పెన్షన్‌లు ఇవ్వకపోవడం, రైతు బంధు ఇవ్వకపోవడమేనా మార్పు అని ఎద్దేవా చేశారు. ఉన్న పథకాలను తిరోగమనం చేయడమే మీ మార్పుని దుయ్యబట్టారు. వస్తుంటే ఆటో కార్మికులు ఆపి వారి సమస్యలు చెప్పుకున్నారని, ఆటో కార్మికులకు నెలకు రూ.10వేలు ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ డబ్బులు ఎంపీ ఎన్నికలలో విడుదల చేయాలని,పెన్షన్ కూడా ఈ నెల నుండే విడుదల చేయాలని, మహిళలకు ప్రతి నెల రూ.2,500లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రాచలంలోని గోదావరి కరకట్ట మరమ్మత్తులకు మేము నిధులు విడుదల చేశామని, ఆ పనులు త్వరిత గతిన మొదలు పెట్టాలని కోరారు. బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఒక్క బీఆర్ఎస్ పార్టీకే ఉందని, తెలంగాణ రాష్ట్ర సుభిక్షం కోసం పాటుపడే పార్టీ ఒక్క బీఆర్ఎస్ పార్టీనే అని, కావున రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### భద్రాచలం ప్రజలకు ధన్యవాదాలు

భద్రాచలం ప్రజలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టుల కంచుకోట భద్రాచలం అని, భద్రాచలంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం అసాధ్యం అని, అన్ని సర్వేలు భద్రాచలంలో మళ్ళీ కాంగ్రెస్ గెలుస్తుందని చెప్పారు.. కానీ అందుకు భిన్నంగా భద్రాచలంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి ప్రాణం పోశారన్నారు. ఈ ప్రాంత ప్రజల్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.

మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అధినాయకుడు కేసీఆర్ ఆశీర్వాదంతో మళ్ళీ తాను నిలబడుతున్నానని ఎంపీ మాలోత్ కవిత పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో అత్యధికంగా పోడు భూములకు పాస్ బుక్కులు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, అదేవిధంగా త్రిఫేజ్ కరెంటు, మెడికల్ కాలేజీలు, రైతులకు బంధు ఇచ్చామని అన్నారు. భద్రాచలంలో గోదావరి వరదలకు ఉన్న బ్రిడ్జి సామర్థ్యం సరిపోవడం లేదని, కేంద్రంతో మాట్లాడి కొత్త నిర్మాణ పనులు ప్రారంభించామని, అదేవిధంగా పాండురంగాపురం నుండి రైల్వేలైన్ వేయించే బాధ్యత నాదేనని అన్నారు. చివరి సారిగా మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించారని, మళ్ళీ ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.ఎన్నికల సమయంలో ఓ వ్యక్తి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని ఛాలెంజ్‌లు విసిరారని, ఆ స్వీకరించి భద్రాచలం అసెంబ్లీ స్థానంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించి అసెంబ్లీ తాకామని అన్నారు. కానీ భద్రాచలం గెలుపు ఉగాది పచ్చడిలా మారిందని, ఉగాది పచ్చడిలో చేదు, పులుపు ఉన్నట్లుగానే భద్రాచలం వాసులు ఉన్నారని, అధైర్య పడాల్సిన అవసరం లేదని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. అదేవిధంగా మాజీ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ .. కష్టకాలంలో తోడుంటామని, మా ఆడపడుచులు అబద్దాలను నమ్మి మోసపోయారని, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామంటే బంగారం మోజులో పడి కాంగ్రెస్‌కు ఓటు వేశారని, కానీ అసలికే మోసం వచ్చి కళ్యాణలక్ష్మి కూడా ఇవ్వడం లేదని అన్నారు. కావున మా ఆడపడుచులు కాంగ్రెస్ పార్టీకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుండి కమ్యూనిస్టుల భావాజాలంతో ఉద్యమాల స్ఫూర్తితో ముందుకు సాగుతామని అన్నారు. ప్రజలందరూ రాబోయే ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మీరు మమ్మల్ని గెలిపించే పని అయిపోయిందని, ఇప్పుడు మిమ్మల్ని గెలిపించే పని మాదని అన్నారు. రానున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఎన్నికలలో గ్రామాల వారీగా పర్యటించి మిమ్మల్ని గెలిపించుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ,వద్దరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ, తాటి వెంకటేశ్వర్లు, సిద్దిపేట్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్,బీఆర్ఎస్ పార్టీ నియోకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్,మానె రామకృష్ణ, భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జరుగుతున్న పనులను కొత్త పాలకులు ఆపుతున్నారు

**-రైల్వే అండర్ బ్రిడ్జి పనులు అస్తవ్యస్తం**
**-పాపటపల్లి నుంచి జాను పాడు రైల్వే లైన్ పై చర్చ**
**-దిశ సమావేశంలో ఎంపీ నామ సమీక్ష**

ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:

దిశ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల పరిధిలో కేంద్ర నిధులతో జరుగుతున్న పనులపై ఎంపి, దిశా కమిటీ చైర్మన్ నామ నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. శనివారం జరిగిన ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పలు నిర్మాణాలపై, రైల్వే శాఖ పరిధిలో జరుగుతున్న పలు నిర్మాణాలపై, రైల్వే శాఖ పరిధిలో అండర్ బ్రిడ్జిల నిర్మాణాలు అస్తవ్యస్తంగా ఉన్నాయంటూ దిశా కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోపించారు. రైల్వే శాఖ పనులపై వాడి వేడిగా చర్చ జరిగింది. ఎంపీ నామా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పలు నిర్మాణాల విషయంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన పాలకులు పనులు జరగకుండా ఆపుతున్నారని చర్చ జరిగింది. ఆ శాఖ పరిధిలో మూడు పనులు ఆగిపోవడంపై నామ సంబంధిత శాఖ అధికారులను వివరణ కోరగా, కొత్త ప్రభుత్వం వచ్చాక పనులు ఆపమని తమకు పైనుంచి ఆదేశాలు వచ్చాయని, ఆ అధికారి వివరణ ఇచ్చారు. దాంతో నామా నాగేశ్వరరావు ఆన్ గోయింగ్ పనులను ఆపాల్సిన అవసరం ఏమిటని అలా ఆపడం సరికాదని పేర్కొన్నారు. ఆ అంశాన్ని మినిట్స్ బుక్‌లో రికార్డు చేస్తాం అనడంతో అదే శాఖకు చెందిన చీఫ్ ప్లానింగ్ అధికారి మైకు తీసుకొని పైనుంచి ఎటువంటి ఆదేశాలు లేవని మూడు పనులు కొనసాగుతున్నాయి అంటూ వివరణ ఇచ్చారు. దాంతో నామా ఈ విషయాన్ని కూడా రికార్డు చేస్తామని అన్నారు. రైల్వే శాఖ పరిధిలో పాపటపల్లి నుంచి ఎర్రుపాలెం వరకు నిర్మించిన నిర్మాణంలో ఉన్న పలు అండర్ బ్రిడ్జిల వ్యవహారంతో ఎంత మాత్రం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ప్రజాప్రతినిధులు, దిశా కమిటీ సభ్యులు ఆరోపించారు. నిర్మాణం జరుగుతున్న చోట కొన్ని కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని, అప్రోచ్ రోడ్ల నిర్మాణం జరగలేదని, నీళ్ల నిలిచి ట్రాక్టర్లు మినమా, ఇతర వాహనాలు ఏవి వెళ్లే పరిస్థితి లేకుండా ఉందని, ఆయా ప్రాంతాల స్థానిక ప్రజాప్రతినిధులు దిశ సమావేశం దృష్టికి తెచ్చారు. పాపటపల్లి నుంచి జాన్‌పహాడ్ వరకు నిర్మించే రైల్వే లైన్ విషయంలో డిజైన్ మార్పు చేయాలని ఎంపీ నామా నాగేశ్వరరావు రైల్వే మంత్రికి స్వయంగా దరఖాస్తు చేశానని తెలిపారు. ఖమ్మం పరిసరాల్లోని రైతులకు చెందిన భూమలన్ని అత్యంత విలువైన భూములని రైతులకు నష్టం లేకుండా అలైన్మెంట్ మార్చాలని, తాను కోరినట్టు దిశా కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు నామా వివరణ ఇచచ్చారు. పాపటిపల్లి నుంచి జాన్ పాడు వరకు 92 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ వస్తుందని, అదే నాయకన్ గూడెం నుంచి జాన్పాడుకు లైను కలిపితే 50 కిలోమీటరులన తగ్గుతుందని దీనివల్ల, కేంద్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదా అవుతాయని, పైగా ఏడు చోట్ల ఓవర్ బ్రిడ్జిలు నిర్మించే శ్రమ కూడా తగ్గుతుందని దిశా కమిటీ సభ్యులు రైల్వే శాఖ అధికారులకు, ఎంపీ నామా నాగేశ్వరరావుకు వివరించారు. దీనిపై రైల్వే శాఖ అధికా ద్రోణాచార్య



మాట్లాడుతూ.. ఈ అంశంపై ఎంపీ మరొకసారి రైల్వే శాఖ మంత్రికి వినతిపత్రం ఇస్తే బాగుంటుందని సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ.. రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం జరిగిన చోట, జరుగుతున్న చోట వాటి మంజూరీకి కృషి చేసిన ఎంపీని ఆహ్వానించి శంకుస్థాపన గాని, ప్రారంభోత్సవం గానీ చేయాలని అన్నారు. ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఇదే విషయంపై ఎమ్మెల్సీ తాతా మధు కూడా రైల్వే అధికారులను ప్రశ్నించారు. ఎంపీని ఆయా కార్యక్రామలకు పిలవాలంటే తమ శాఖ పరిధిలో ఒక ప్రొసీజర్ ఉంటుందని, అలా కోఆర్డినేటర్ చేసుకుంటే ఖచ్చితంగా పిలుస్తామని అధికారులు పేర్కొన్నారు. కేంద్ర నిధులతో వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న పనులపై నామ వరుసగా అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో నగర మేయర్ పునుకుల నీరజ, జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ సురభి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:

క్యాన్సర్ పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండలం రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కాలేజీలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సకాలంలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకొని, బలమైన సంకల్పంతో సమర్ధవంతమైన వైద్యంతో క్యాన్సర్ వ్యాధి నుంచి బయట పడవచ్చని అన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతీ ఒకనకరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రపంచంలో అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్ల వస్తుందని, కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ పల్లివేట్ కేర్ వైద్యురాలు డాక్టర్ జే.రూప అన్నారు. రోగం కంటే భయమే




ప్రమాదం అని అన్నారు. ప్రాథమిక దశలో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌ను గుర్తించడం, సరైన చికిత్స ద్వారా నయం చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తం రావు, కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ పల్లివేట్ కేర్ వైద్యురాలు రూప, లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్, కాలేజీ ప్రిన్సిపాల్ హవీలా, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు పాల్గొన్నారు.




# ఇండియన్ బ్రిలియంట్‌లో జిల్లా టాఫర్‌గా బేబీమూన్ విద్యార్థి

**ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని అభినందించిన కెసా వీరన్న**

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :

ఇండియన్ బ్రిలియంట్ ఒలింఫియాడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలింఫియాడ్ పోటీ పరీక్షల్లో బేబీ మూన్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కెసా భాస్కర్‌లు అభినందించారు. ఈ నెల 17న ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో రాష్ట్ర స్దాయి అవార్డుల ప్రధానోత్సవంలో తమ విద్యార్ది అవార్డు అందుకోబోతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్దినీ శ్రీశేష్ఠను ప్రత్యేకంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**సాహితి కళాశాల వార్షికోత్సవ వేడుకలలో సిఐ అంజలి**

**అబ్బురపరిచిన విద్యార్థినీల నృత్యాలు**

ఖమ్మం విద్యావిభాగం,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజలి శనివారం పేర్కొన్నారు. ఖమ్మంలోని ఐఎంఏ హాల్‌లో సాహితీ జూనియర్ కళాశాల 8వ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ అంజలి, ఇతర అతిథులు తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ.... విద్యతో పాటు నైతిక విలువల బోధించాలని, క్రీడలలో ఇతర రంగాలలోను



మంచి ప్రావీణ్యం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఉత్తమములుగా తయారు చేయటానికి యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమని పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవత్మాకమైన మార్పులకు అనుగుణంగా ఆధునాతన పద్ధతులను అవలంబించి విద్యా బుద్ధిలు విద్యార్థులకు



అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులందరూ ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలని, చదువుతో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభకు మరింత పదును పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరీ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ కొండ వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ

**-ముఖ్యఅతిథిగా కలెక్టర్ వీపీ గౌతమ్ కుమార్**

**-దివ్యాంగులకు చేయూతనిస్తున్న ఎన్ఆర్ఐ ఫౌండేషన్(డిఎన్ఎఫ్) సేవలు అభినందనీయం: కలెక్టర్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కృషి భవన్ రోడ్డులోని డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్(డిఎన్ఎఫ్) సంస్థ కార్యాలయం గణేష్ బోనాల నిలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్ పాల్గొని, 25 మంది దివ్యాంగులకు



రూ.3లక్షలు విలువచేసే వీల్ చైర్స్‌లను, ఎస్‌బిఐటీలో బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థినికి రూ.50వేలు విలువచేసే ఒక లాప్టాప్‌ను అందించారు. దివ్యాంగులకు, పేద విద్యార్థులకు, నిరుపేద మహిళలకు ఎన్నారై ఫౌండేషన్ వారు వివిధ రకాల సేవలతో వారి జీవితాల్లో వెలుగులు నింపటం అభినందనీయమని ఖమ్మం జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం ఉదయం ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వం తరపున దివ్యాంగులకు అనేక సేవలను సహాయ కార్యక్రమాలను అందిస్తున్నప్పటికీ డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం వల్ల దివ్యాంగుల జీవితాలకు లబ్ది చేకూరుతుందని ఫౌండేషన్ వారు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ప్రస్తావిస్తూ అభినందించారు. అనంతరం ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బయ్యన బాబురావు, ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావులు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్ సూచన మేరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి మాకు అవకాశం దొరికిందని, ఇంకా సుమారుగా వందమంది దివ్యాంగులకు వీల్ చైర్లు అందించడానికి సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, మిక్కిలినేని నరేంద్ర చౌదరి, కోశాధికారి పసుమర్తి రంగారావు, కొంగర పురుషోత్తమరావు, కురివెళ్ల ప్రవీణ్, అన్నం శ్రీనివాసరావు, వాసిరెడ్డి శ్రీనివాస్, కళ్యాణపు సాంబశివరావు, అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, పద్మిని, వాసిరెడ్డి అర్జునరావు, ముదాలగర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ బిల్లు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు వాటాలు అమ్మడం, ప్రైవేట్ పరం చేయడం ఆపాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెట్ చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం శాఖలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్ని భర్తీ చేయాలనే డిమాండ్స్‌తో దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య అన్నారు. శనివారం స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కమిటీ సమావేశం కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామయ్య పాల్గొని, మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, అదేవిధంగా గ్రామీణ ప్రాంత బంద్‌లో రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే.శ్రీనివాసు, నాయకులు పెరబోయిన వెంకన్న, బొమ్మకంటి రమేష్, ప్రభాకర్, గడల నారాయణ, కిన్నెర నారాయణ, ఎన్.శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సహకారశాఖ అధికారి ఆదేశాలు ఖాతరు చేయరా

**- చైర్మన్ కుర్చీలో కూర్చోవడం సహకార చట్ట వ్యతిరేకం**

**- ప్రస్తుత డిసియంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 03:

డిసివో ఆదేశాలు లేకుండా డిసియంఎస్ చైర్మన్ కుర్చీలో కూర్చోవడం సహకార చట్ట వ్యతిరేకమని ప్రస్తుత డిసియంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రశ్నించారు. శనివారం ఈ మేరకు పత్రికలకు విడుదల చేసిన సారాంశం వివరాలు ఇలా ఉన్నాయి. మాజీ డిసియంఎస్ చైర్మన్ సహకార చట్టానికి విరుద్ధంగా వ్యవహరించడం మంచి పద్ధతికాదని ఇటీవల తాను నూతన చైర్మన్‌గా పదవీబాధ్యతలు చేపట్టానని గుర్తుచేశారు. గత చైర్మన్ డిసిసిబిలో తీసుకున్నటువంటి రుణాలు చెల్లించక సహకార అధికారులు వివారణ అనంతరం వాయిదా మీరిన బకాయి చెల్లించక పోవడంతో అతను పదవిని కోల్పోయారని వివరించారు. చట్టానికి లోబడి డిసివో ఇచ్చినటువంటి ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో కేసు ఉండగా ట్రిబ్యూనల్ కు వెళ్లడం ధిక్కారమని తప్పుదోవ పట్టించడమే అవుతుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. గతంలో ట్రిబ్యూనల్ కోర్టుకు వారు



తప్పుడు సమాచారం ఇచ్చారని డిసియంఎస్ వైస్ చైర్మన్‌గా ఉన్నటువంటి తనను మార్పుచేశారని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన వరంగల్ ట్రిబ్యూనల్ కోర్టులో కౌంటర్ వేసే అవకాశం తమకు ఉందన్నారు. హైకోర్టులో కేసు పెండింగ్‌లో వున్న విషయాన్ని ట్రిబ్యూనల్‌కు తెలపకుండా కేసు వేశారని చెప్పారు. డిసియంఎస్‌లో ఇప్పటికే అవినీతి ఆరోపణలపై జీవో నెంబరు 51 ప్రకారం విచారణ జరుగుతుందన్నారు. హైకోర్టును ట్రిబ్యూనల్ కోర్టును తప్పుదోవ పట్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతు తాము కూడా హైకోర్టును ట్రిబ్యూనల్ కోర్టును కోరతామని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు

రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 03:

గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో శనివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని



హర్యాతండా గ్రామపంచాయితీ, రఘునాథపాలెం మండలం పాలకమండలి గడువు ముగియడంతో రఘునాథపాలెం మండల గౌరవ జడ్పిటిసి మాలోతు ప్రియాంక ముఖ్య అతిథిగా పాల్గొని హర్యాతండ గ్రామపంచాయితీ పాలకమండలి సభ్యులను గ్రామపంచాయితీ సర్పంచ్ మాలోతు కాంతి ,ఉపసర్పంచ్ మాలోతు దేశ్యానాయక్ ని జడ్పిటిసి ప్రియాంక ఘనంగా సన్మానించారు వారి యొక్క వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ హర్యాతండ గ్రామపంచాయితీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ముందుగా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. హర్యాతండ, జెత్యాతండ, సుకునితండ గ్రామాల అభివృద్ధికి సుమారు 5 కోట్ల వ్యయాన్ని వెచ్చించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎంతో ఘనమైన అభివృద్ధికి పాలకమండలి సభ్యులు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు, కార్యదర్శి,గ్రామపంచాయితీ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని గ్రామపంచాయితీ పాలకమండలి సభ్యులను సగౌరవంగా సన్మానించి వారికి వీడ్కోలు పలికినారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు తారాదేవి, ఆంగోతు బాబు, అజ్మీరా శ్రీను, భూక్యా చందు, గుగులోతు ఈర్య, భూక్యా రాజా, అజ్మీరా వెంకయ్య, బానోతు మంగి, భూక్యా ప్రసాద్, ఉపేంద్రమ్మ, రాంబాబు, మాలోతుపద్మ, చందులాల్, భద్రు, శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## త్రీ టౌన్ సీఐను అభినందించిన బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్

ఖమ్మం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః

ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి రమేష్, ఎస్సై పి వెంకన్నలను శనివారం బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు, వారి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.... బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై కె నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ హెచ్ వీరబాబు, ట్రస్ట్ సభ్యులైన కుక్కల ప్రవళిక, వంది వేణు, కె సైదులు, పడిశాల వీరస్వామి, కె కాశయ్య, గట్టికొండ చుక్కయ్య, సీతారాములు, కోటయ్య



తదితరులు పాల్గొన్నారు.




### పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన

# భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రభా భవన్‌లో శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఇటీవల నూతనంగా ఎన్నికైన మణుగూరు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్య, కార్యదర్శులు తనుగుల శ్రీను, గడ్డం భాస్కర్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు మధవ, తమ్మిశెట్టి శ్రీను, పొన్నం రాము తదితరులు పాల్గొన్నారు.



## బీటీపీఎస్ సీఈకి సమ్మె నోటీసు


*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3 :*



ఈ నెల 16న దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ సీఈ బిచ్చన్నను కలిసి సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాబంశివరావు, సత్యనారాయణ, కృష్ణ, రవి, రమణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసి ఐటీఐ ప్రిన్సిపాల్ ప్రభాకర్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ఏటీవోలు మయ్య శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన పాస్టర్స్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో పినపాక మండలం పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిపెల్లిలో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3 :*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వలస ఆదివాసీ గ్రామం పెద్దిపల్లిలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. తొలుత మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం లెప్రసీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, రవి, శైలజా తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి హరీష్‌రావు, ఎంపి వద్దిరాజు రవిచంద్ర ఆకస్మిక పర్యటన

*పినపాక, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంపి వద్దిరాజు రవిచంద్ర శనివారం మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇ.బయ్యారం సబ్‌స్టేషన్ ఏఈ కావ్య, సబ్ ఇంజనీర్ వీరారెడ్డిని రైతులకు ఎన్ని గంటల విద్యుత్ అందిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు అందించిన విధంగా ప్రస్తుతం రైతులకు విద్యుత్ అందుతుందా లేదా అని సిబ్బందిని అడిగారు. మాజీమంత్రి హరీష్‌రావు అడిగిన ప్రజలకు ఏఈ కావ్య రైతులకు 24 గంటల కరెంట్ అందిస్తున్నానమని తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రైతులకు, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని మాజీమంత్రి హరీష్‌రావుకు తెలిపారు. వినియోగదారుల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఏఈ కావ్య పనితీరును మాజీమంత్రి హరీష్‌రావు అభినందించారు. పర్యటనలో భాగంగా ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఎడవల్లి కృష్ణ, స్థానిక బిఆర్‌ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## జైలులోని ఖైదీలకు న్యాయ అవగాహన

**-అవగాహన కల్పించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*




నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ(ఎన్‌ఏఎల్‌ఎస్‌ఏ) ఆదేశాల ప్రకారం జైళ్లలో ఉన్న బాలనేరస్థులను గుర్తించడం, న్యాయస్థానాల ముందు వారి బాల్యత్వాన్ని నిరూపించడానికి అవసరమైన చట్టపరమైన సహాయం అందించడం లక్ష్యంగా యువతను పునరుద్ధరించడం పేరుతో పాన్-ఇండియా క్యాంపెన్‌లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించి జైలులో ఉన్న ఖైదీలకు న్యాయ అవగాహన కల్పించి క్యాంపెయిన్ ఉద్దేశంను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్‌రావు, జైలు సూపరింటెండెంట్ ఉపేందర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బాసం శారద, జైలు విసిటింగ్ లాయర్స్ పేరాల వెంకటేశ్వర్లు, పిఆర్ తిరుమలరావు, పేరాల నాగరాజు, ఎంవి రమణ, టి.లలిత తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో చిన్నజీయర్‌స్వామి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామి దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మాజీ మంత్రి హరీష్‌రావు

*భద్రాచలంకల్చరల్, ప్రభతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మాజీ ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్‌రావు దర్శించుకున్నారు. శనివారం భద్రాచలం నియోజకవర్గ స్థాయి మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వచ్చిన ఆయన ముందుగా శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## తునికాకు ప్రూనింగ్ పనులు ప్రారంభించాలి

*ములకలపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

ఈ ఏడాది తునికాకు సేకరణకు సంబంధించి వెంటనే టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. శనివారం ములకలపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీలో గిరిజనులకు రెండవ పంటగా ఆదాయానిచ్చే తునికాకు సేకరణపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని సీజన్ సమీపిస్తున్నా ఫారెస్టు అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల తునికాకు బోనస్‌ను వెంటనే విడుదల చేసి లబ్దిదారుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. తునికాకు సేకరణకు వెళ్లి గాయపడితే రూ.50వేలు, మరణిస్తే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు గౌరి నాగేశ్వరరావు, రావుజా, రవికుమార్, మధు, సారయ్య, శ్రీను, వెంకటనర్సమ్మ, ప్రసాద్, లక్ష్మినరసయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

*ములకలపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*



కస్తూరి ఫౌండేషన్ సహకారంతో పుష్పాల చందర్‌రావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పొగళ్లపల్లి, ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో టెన్త్ చదివే 180 విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెహరామణి, పుష్పాల వెంకన్న, బండి కొమరయ్య, శెనగపాటి సీతారాములు, పుష్పాల సాయి, నరి, పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్ఎం పాల్గొన్నారు.

## సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు పలికిన పంచాయతీ అధికారులు

ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త2:

ఐదేళ్ళపాట పంచాయతీ సర్పంచులుగా కొనసాగి ప్రజాసేవ చేసి సర్పంచులకు శుక్రవారం పంచాయతీ సిబ్బంది అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగ మండల సమావేశ మందిరం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమాదేవితో పాటు,సర్పంచులు పాల్గొనిఇప్పటి వరకు వారు పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులను నెమరు వేసుకున్నారు.పంచాయతీ అభివృద్ధికి సహకరించిన అధికారులకు ఈ సందర్భంగధన్యవాదాలు తెలిపారు.అనంతరం సర్పంచులందరికి శాలువాలు,పూలమాలు,మెమోంటోలు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓబాలరాజు,ఎంపీఓ చిరంజీవి తదతరులు పాల్గొన్నారు.




# వృత్తి వైద్యం..ప్రవృత్తి పర్యావరణం

-మనుషులకు వైద్య సేవలు..మొక్కలకు ప్రాణదారుడు

-చిన్ననాటి నుంచే చదువులో రాణిస్తూనే పర్యావరణంపై మక్కువ

-సింగరేణి వైద్యుడి స్థాయి నుంచి నేడు ఇల్లెందు ఏరియా వైద్యశాల సూపరెంటెండ్‌గా

-ఏరియా వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తూ కార్మికులకు భరోసా

-ఏరియా వైధ్యాధికారి శనిగరపు మల్లారెడ్డిపై ప్రత్యేక కథనం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

వైద్యవృత్తి అంటేనే కత్తిమీదా సాములాంటిది విధుల్లో ఏమాత్రం అలసత్వం, అభద్రత ప్రదర్శించిన మనుషుల ప్రాణాలకే



అపాయం.. తల్లిగర్భంలో ప్రాణాలనుపోసుకుని వచ్చిన తర్వాత ఆ ప్రాణాలను కాపాడుకుంటున్నామంటే వైద్యుడి వల్లే అందుకే వైద్యుడిని దేవుడితో కొలుస్తూ వస్తున్నాం..వైద్యుడంటే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. అటువంటి వైద్యరంగంలో ఇరువై ఐదేళ్లుగా ఎంతో మందికి ప్రాణాలను పోస్తూనే ప్రవృత్తిగా లక్షలాది మొక్కలకు తోలమాలిగా మారి ప్రవృత్తిగా ఎంచుకున్నారు ఇల్లెందు ఏరియా సింగరేణి వైద్యాధికారి శనిగరపు మల్లారెడ్డి. 1998వ సంవత్సరంలో బెల్లంపల్లిలో సింగరేణి వైద్యుడిగా తన ప్రయాణం మొదలుపెట్టి భూపాలపల్లి, శ్రీరాంపూర్ ఏరియాల్లో వైద్యసేవలను అందిస్తూ వస్తున్నారు. ఇప్పుడు ఇల్లెందు ఏరియా వైద్యశాలకు సూపరెంటెండ్ హోదాలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ తన ప్రవృత్తి పర్యావరణంలో ప్రధాన భూమిక పోషించే మొక్కలకు ప్రాణదారుడవుతూనే ఉన్నారు. వైద్యుడిగా ఎన్నో అవార్డులను అందుకుంటునే తను విధులు నిర్వహిస్తున్న వైద్యశాలలో మెరుగైన సేవలందిస్తూనే తన ప్రవృత్తైన మొక్కల పెంపకాన్ని కొనసాగిస్తూనే ఉత్తమ పర్యావరణ అవార్డులను అందుకుంటూ ఎంతో మందికి ఆదర్శప్రాయుడవుతున్నారు. విధులకు న్యాయం చేస్తూ మొక్కలకు ప్రాణంపోస్తూ కార్మికులకు వైద్యంపట్ల భరోసా కల్పిస్తూనే మొక్కలపాలిట దేవడవుతున్నాంటే అతిశయోక్తం లేదు..

కార్మికులకు వైద్యం పట్ల భరోసాకల్పిస్తూ..

ఇల్లెందు ఏరియా వైద్యశాలకు గతంలో ఎంతో వైభవోపేతం వైద్యం పట్ల భరోసా ఉండేది..కానీ గడిచిన కొద్దసంవత్సరాలుగా ఏరియాలో గనులు, కార్మికుల సంఖ్య తగ్గిపోవడంతో వైద్యసేవలపై ఇల్లెందులో భరోసా తగ్గిపోయింది. వైద్యశాలకు వచ్చిన వారు సైతం తమ విధులను చూసుకుంటూ వెళ్లిపోయారు. దీంతో ఏరియా వైద్యశాలపై కార్మికులకు భరోసా సన్నగిల్లింది. కానీ మల్లారెడ్డి ఇల్లెందు ఏరియాకు



వైద్యాధికారిగా వచ్చినప్పటి నుంచి తన దైన శైలితో యాజమాన్యం సహకారంతో వైద్యశాల రూపురేఖలను మార్చుతూనే వైద్యం కోసం వచ్చేవారికి ధైర్యం, వైద్యాన్ని అందిస్తూ వస్తున్నారు. వైద్యులతో, సిబ్బందితో చక్కగా పనులను చేస్తు చేపిస్తూ బాధ్యతలను నిర్వర్తిస్తూ వస్తున్నారు. అందులో బాగంగా ముందుగా వైద్యశాలలో తన వృత్తితోపాటు ఆవరణలో మొక్క పెంపకంపైనా దృష్టి సారించి రూపురేఖలను మార్చేపనిలో నిమగ్నమయ్యరు. వైద్యశాలలో పూర్తిస్థాయి వైద్యులు, సిబ్బంది లేకపోయినప్పటికీ వచ్చేవారికి మాత్రం ఎటువంటి ఇబ్బందులను తలెత్తకుండా చూస్తుండటంతో కార్మికుల్లో సైతం భరోసాను పెంచుతున్నారు.



వైద్యాధికారి మల్లారెడ్డి ఇంటి ఆవరణలో 200లకు పైగా పూలు, పండ్లు, ఔషద వివిధ మొక్కలను పెంచుతూ నందనవనాన్ని తలపిస్తుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అంతేకాదు అసుపత్రి ఇవరణలో పచ్చదనానికి ప్రాధాన్యతను కల్పిస్తూ స్వయంగా తానే మొక్కలను నాటుతుండటం అందరికి ఆదర్శప్రాయుడవుతున్నాడు. ఇంటి బయటేకాదు ఇంట్లోను ప్రత్యేక సాండ్లను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతుండటం ఆయనకు మొక్కలపట్ల ఉన్న మమకారం ఎంతనేది ఇట్టే తెలిసిపోతుంది.

**వైద్యం వృత్తైతే మొక్కలు ప్రాణం: శనిగరపు మల్లారెడ్డి, ఇల్లెందు ఏరియా వైధ్యాధికారి**

వైద్యుడిగా విధులు నిర్వహిస్తూనే మొక్లను పెంచడం నా అలవాటుగా మారింది. సింగరేణిలో 25 సంవత్సరాలుగా వైద్యవృత్తిని



కొనసాగిస్తూ వస్తూ వస్తున్నాను. వైద్యుడిగా ఎంతో మంది కార్మికులకు సేవలను అందించే అవకాశం సింగరేణి కల్పించింది దానితో పాటు మొక్కలను ఓ పౌరుడిగా ప్రాణదారులుగా చేసుకున్నాను.

## సీఎండీని కలిసిన ఇఫ్టూ నాయకులు



ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రబాతవార్త2:

బొగ్గులారీ లోడింగ్,ఆఫ్‌లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులగా గుర్తించాలని,సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలుపెంచాలని,వారిక చట్టబద్దమైన హక్కులను కలిపించాలని కోరుతు సింగరేణి ఇంచార్జీ సీఎండీ బలరాం నాయక్ అయన కార్యలయంలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకుబ్‌షావళిలు కలిసి వినత పత్రాన్ని అందజేశారు.గత నాలుగు దశాబ్దాలుగా సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులుగాదాదాపు 30వేల మంది కార్మికులు పనిచేస్తున్నట్లు వారి సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత,చట్టబద్దమైన హక్కులను కలిపించాలని కోరారు.ఈ మేరకు అయన సానుకులంగ స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హమి ఇచ్చినట్లు తెలిపారు.వారి వెంట రాంబాబు,రాజబాబు,శ్రీను,సైదులు,బాలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ డిపార్ట్మెంటు టీమ్స్ షెడ్యూల్

ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త3:



ఇల్లందు ఏరియాలో నిర్వహించే మల్టీ డిపార్టుమెంట్ సంబంధించిన షెడ్యూల్‌ను జీఎం జాన్ ఆనంద్ విడుదల చేశారు.జేకేఓసీ ఈ నెల6న ఉదయం7:30 గంటలకు మొదటి,రాత్రి బదలీ అదేవిధగం మధ్యహన్నం 3:30 గంటలకు రెండో బదలీ అదే రోజు ఉదయం 10 గంటలకు ఏరియా వైద్యశాలలో ఉద్యోగులందరికి,7వ తేదిన ఉదయం 7:30 గంటలకు మొదటి,రాత్రి బదలీ అదేవిధగం మధ్యహన్నం 3:30 గంటలకు రెండో బదలీ కార్మికులకు,8వతేదిన ఉదయం 7:30 గంటలకు ఏరియా వర్కషాప్,సీహెచ్‌పీ ఉద్యోగులు 11:30లకు జీఎం కార్యాయలంలో సమావేశం నిర్వహించన్నుట్లు తెలిపారు.

## ఉపాధ్యాయుడిని డిస్మిస్ చేయాలి



ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త3:

సింగరేణి పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయడు విద్యార్ధినిల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఖండించి అతని చర్యలు తీసుకోకుండా అయననువెనుకేసుకోని వస్తున్న ప్రధానోపాధ్యాడు పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం బదిలీతో చెతులు దులుపుకోవద్దని డిస్మీస్ చేయాలని డిమాండ్ చేస్తు డీవైజీఎం మోహన్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు..భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే అ ఉపాధ్యాయుడిని,అయనకు సహకరిస్తున్న వ్యక్తులతోపాటు,అ ఉపాధ్యాడికి అండగా నిలుస్తున్న యునియన్ బాధ్యలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులుహరీష్,గణష్,అభిమన్యూ, పాల్గొన్నారు.

# విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

మహబూబాబాద్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ లేదా హోటల్ పరిశ్రమలో ఫుడ్, బేవరేజ్ సర్వీస్ చేసిన అనుభవం ఉన్న వారికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22-27 మద్య వయస్సు ఉండి ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 5న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటి మేనేజ్‌మెంట్ హైద్రాబాద్ నందు జరిగే ఎంపిక ప్రక్రియకు తమ బయోడేటా, సంబందిత పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. అర్హత, అనుభవం కలిగి ఉండి పాస్‌పోర్టు కలిగి ఉన్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ యగు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ హైద్రాబాద్ వారి ద్వారా జపాన్‌లో నెలకు రూ.1లక్ష నుండి 1.5లక్షల వరకు ఆకర్షణీయ మైన వేతనంతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్‌మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టోమ్‌కామ్ అభ్యర్థులకు సహాయం చేస్తుందని తెలిపారు.

# బిల్లేడుగూడెంలో పర్యటించి మాజీ మంత్రి జలగం ప్రసాద్





**అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:** మండల పరిధిఓలోని బిల్లేడుగూడెం గ్రామంలో మాజీ మంత్రి జలగం ప్రసాద్‌రావు శనివారం పర్యటించారు. ఈ నేపథ్యంలో బిల్లేడుగూడెంకు ఇటీవల రోడ్డు మంజూరి కాగా ఆ రహదారి విస్తీర్ణం జగన్నాధపురం వరకూ పెంచాలని గ్రామస్థులు కోరారు. ఈమేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన బిటి రోడ్డు విస్తరించి అనుసంధానం చేయడం వలన గ్రామస్థులకు ఉపయోగ కరంగా ఉంటుందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో జలగం మాట్లాడారు. అదే విధంగా గ్రామంలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేక పోవడం, నీటి సమస్య ఉన్న నేపథ్యంలో గ్రామంలో కరెంట్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. మిషన్‌భగీరథలో నెలకొన్న సమస్యలను కూడా పరిష్కరించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, నంద్య రమేష్, మోహన్‌రావు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్‌మిల్ అక్రమాలపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

## పోలీస్ కేసునమోదు

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త** : మండల కేంద్రంలోని మురళీకృష్ణ రైస్‌మిల్ లో రైతులను దగా చేస్తున్నారని, నిలువునా బియ్యాన్ని తగ్గిస్తూ రైతులను మోసగిస్తున్నారని స్థానిక మండల తహశీల్దార్ ముజాహిద్ పాషాకు మందలపల్లికి చెందిన రైతులు శనివారం ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసినట్లు తెలిపారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం మందలపల్లికి చెందిన రైతులు కొండపల్లి జగపతిరావు, కృష్ణమూర్తి, రామకృష్ణ, తదితర రైతులు గత మూడు రోజుల క్రితం షుమారుగా 77కెజిలు ఉన్న 17 బస్తాల ధాన్యాన్ని మిల్ చేయడానికి మురళీకృష్ణ రైస్‌మిల్‌ను ఆశ్రయించారు. మిల్ చేసిన తర్వాత రైతులకు ఒక్క బస్తా ధాన్యానికి అంటే 77కెజిల ధాన్యానికి కేవలం 29 నుండి 30కెజిల బియ్యాన్ని మాత్రమే రైతులకు అందించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. సహజంగా ఒక బస్తా ధాన్యం (77కెజిలకు) షుమారుగా 50 నుండి 52 కెసిల వరకు బియ్యం రావాల్సి ఉంటుందని, అటువంటిది 30కెజిలు ఇవ్వడంతో తాము మోసపోయామని రైతులు లబోదిబో మంటూ రైస్‌మిల్ యాజమానిని నిలదీయగా సమాధానం సామరస్యంగా లేదన్నారు. పైగా మహిళలతో వాగ్వివాదం చేశారని ఆరోపించారు. ఇట్టి విషయమై రైతులు మొత్తం పరిశీలించి చూస్తే తవుడు వెళ్ళే గొట్టం ద్వారా కొంత బియ్యం ప్రక్కదారి పడుతుందని గమనించినట్లు తెలిపారు. అప్పుడు రైస్‌మిల్ యజమాని స్పందించి మిల్ కొంచెం మరమ్మత్తుల్లో ఉందని తెలపడంతో ,వాస్తవంగానే రైతులమైన మేము మోసబోయామని నిర్ధారించుకున్నారు. ఈ విషయమై తహశీల్దార్‌కు శుక్రవారం తెలుపగా జిల్లా సివిల్ సప్లై , డివిజనల్ సివిల్‌సప్లై అధికారులు వచ్చి పరిశీలించారు. మరమ్మతులు చేసి రైతులకు జరిగిన నష్టాన్ని వెంటనే



చెల్లించాలని డిఎస్ఓ రుక్మిణీదేవి యాజమన్యానికి ఆదేశాలు ఇచ్చారు. అప్పటి వరకు మిల్ నిలిపివేయాలని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకునే అధికారం తనకు నేరుగా లేదని తన పై అధికారులకు విషయం తెలియజేస్తానంటూ సమాధానం ఇచ్చారు. చేసేదేమి లేక రైతులు జిల్లా కలక్టర్ కు ఫిర్యాదు చేస్తామని లేదా రోడ్డెక్కడానికైనా సిద్దమంటూ వెనుతిరిగారు. ఇలా రైస్ మిల్ లలో అక్రమాలు జరగడం మండలంలో ఇదే మొదటి సారికాదంటూ, నాలుగురోజుల క్రితం జీడిగింజల గోడౌన్ సెంటర్‌లో ఉన్న రైస్‌మిల్ నందుకూడా ఇటువంటి అక్రమాలకు పాల్పడ్డారని బాదిత రైతులు వాపోయ్యారు. విషయం గుట్టు చప్పుడు కాకుండా రైతులతో సంబంధిత మిల్ యజమాని తన తప్పు ఒప్పకొని నష్టపరిహారం చెల్లించి చేతులుదులుపుకున్నాడని సమాచారం.

**రైస్‌మిల్‌కు ఉండాల్సిప కనీస నిబంధనలు తూచ్ :.....**

రైస్‌మిల్ నందు ఉండాల్సిన కనీసం రికార్డులు కానీ నిబంధనలు కానీ పాటించడంలేదు. ఎంతమంది శ్రామికులు ఉంటున్నారు...? వారి జీత భత్యాల నమోదు రిజిస్ట్రర్ ఉందా..? లేదా...? లేబర్ ఇనస్పెక్టర్ తనిఖీలు చేస్తున్నారా..? లేదా..? పొల్యూషన్ షర్టిఫికెట్స్ ఉండాలా ..? వద్దా..? రైతులు తెచ్చిన ధాన్యం పరిమాణం కెజిలలో లేదా క్వింటాలలో ఎంత..? రశీదులు ఇస్తున్నారా..? ధాన్యం ఎప్పుడు , ఎవరు, ఎక్కడి నుండి తీసుకువచ్చారు..? తిరిగి బియ్యం క్వింటాలకు ఎంత దిగుమతి ఇస్తున్నారు...? ఇచ్చింది ఎంత..? మిల్లర్ రేట్టు ఎంత..? వంటి తదితర నిబంధనలుకు సంబంధించి వివరాలు తెలిపే ఎటువంటి



రిజిస్టర్లు ఉండవని రైతులు కొందరు బాహాటంగానే ఆరోపణలు చేస్తున్నారు. వీటన్నింటిపైన ప్రభుత్వ జీతభత్యాలు పొందే అధికార యంత్రాంగం చూసీ చూడనట్లు ఉదాసీనతగా వ్యవహరించడంపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నూతన ప్రభుత్వ తీరులోనైనా నిబంధనలు అమలుచేస్తే బావుంటుందని రైతులు తమ మనోవేధనను వ్యక్తం చేస్తున్నారు.

## గుర్తు తెలియని కారు ఢీ...

**కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** గుర్తు తెలియని కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మదేవాలయం వద్ద శనివారం చోటుసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... జీళ్ళచెరువుకు చెందిన గోపి శ్రీను కొత్తలింగాల గ్రామంకు ఫంక్షన్ నిమిత్తం వచ్చి తిరిగి వెలుతుండగా కోటమైసమ్మ గుడి వద్ద గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో గోపి శ్రీనుకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన అతనికి కామేపల్లి 108 ఇఎంటీ బి.లింగమూర్తి, పైలట్ పి.సుధాకర్‌రావులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.




## జాతీయ స్థాయి పోటీల్లో పేట విద్యార్థికి బహుమతి



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** జాతీయ స్థాయి పుస్తక సమీక్ష పోటీల్లో అశ్వారావుపేట పట్టణానికి చెందిన బాల కథకుడు, విద్యార్థి సిద్ధాంతపు సాత్విక్ సాయికుమార్‌కు బహుమతి లభించింది. ఉరిమళ్ళ ఫౌండేషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో అమ్మిన శ్రీనివాసరాజు వ్రాసిన చంద్రవంకలు అనే బాలల కథా సంపుటిపై సమీక్ష వ్రాసి పోటీలకు పంపించాడు. జాతీయ స్థాయిలో 200కు పైగా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా 34 మందిని ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు భోగోజు ఉపేంద్ర, ఉరిమళ్ళ సునందలు తెలిపారు. ఈ మేరకు సాత్విక్‌కు బహుమతి ప్రధానోత్సవ సభలో బహుమతి అందించేందుకు సమాచారం అందించారు.

## కేంద్ర విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మె



**దమ్మపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త బంద్‌కు పిలుపు నివ్వడం జరిగిందని ఎస్‌కెఎం జిల్లా నాయకులు అమర్లపూడి రాము పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీలు పిలుపు మేరకు చేపట్టే ఈ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. స్వామినాధన్ కమిటి సిఫార్సుల మేరకు రైతులు పండించే పంటకు మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం చేయాలని, రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60ఏళ్ళు పై బడిన వారందరికి పెన్షన్ ఇవ్వాలని, ఉపాధిహామీ పనిదినాలు 200ల రోజులు చేసి రోజుకూలి రూ.800లు ఇవ్వాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని, నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై జిఎస్టీని ఉపసంహరించుకోవాలని, సుంకాలు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, వగ్గెల ప్రసాద్, కురసం ముత్యాలరావు, కేసరి వెంకటేష్, తోడెం దుర్గ, తంగెళ్ళమూడి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాములవారిని దర్శించుకున్న సొసైటీ చైర్మన్



**దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని చిల్లగుంపు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయ ప్రథమ వార్సికోత్సవ కార్యక్రమంలో దమ్మపేట సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం, ఆలయ ఆవరణలో ముత్యాలమ్మతల్లి, బొడ్రాయిలను ప్రతిష్టించి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జామునుండే స్వామివారి ఆలయ సన్నిధిలో అర్చన, కుంకుమ పూజ, యాగాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని సొసైటీ చైర్మన్ రాఘవరావు ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ అన్నదాన కార్యక్రమాన్ని ఆయన వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాఘవరావును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు బుల్లి కొండ నాగేశ్వరరావు, కేశవులు, కేవి. సత్యనారాయణ, మన్యం అప్పారావు, ఎర్రా వసంతం, ఎర్రగొర్ల రాధయ్య, కొయ్యల అచ్యుతరావు, పర్వతనేని ప్రసాద్, కాసగాని ప్రసాద్, గొల్లపూడి వెంకటేశ్వరరావు, శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ,

# బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా:మదన్‌లాల్



వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని బిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జి, వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీలో 1, 13 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండి ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు సంబంధించి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను బానోతు మదన్‌లాలన అందజేశారు. ఇంటికి వెళ్లి నేరుగా వారికి మదన్‌లాల్ చెక్కులు అందజేశారు. అనంతరం బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రతిఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు, కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని, నాతో పాటు రాష్ట్ర పార్టీ కూడా మీకు నితనయం అండగా ఉంటుందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రతిఒక్కరూ పనిచేసి ముందుకు సాగాలని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసి వాటిని అమలు చేసేవిధంగా ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ మరికంటి డేడికుమారి, శివ, లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మరికంటి శివ, కొత్తా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

.




## ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం

వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త:



చింతకాని మండలం నేరడ గ్రామంలో వైరా లయన్స్ కంటి ఆసుపనరతి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. సుమారు 100 మందికి పరీక్షలు నిర్వహించి 15 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. నేరడ గ్రామ ప్రజలందరూ పేదలకు, వృద్ధులకు ఉచిత వద్యైం అందిస్తున్న వైరా కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేరడ గ్రామ సర్పంచ్ గోరుము ఈశ్వరమ్మ, పంచాయతీ సెక్రటరీ మురళి, డాక్టర్ రవిచంద్ర, వైరా కంటి ఆసుపత్రి నిర్వాహకులు లయన్ వుంద్రు శ్యామ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ బీజేపీ నేత ఎల్కే అద్వానికి భారతరత్న ప్రకటన పట్ల హర్షం

కారేపలి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ అగ్రనేత, సీనియర్ నాయకుడు లాల్ కృష్ణ అద్వానికి భారతరత్న ఇవ్వడం పట్ల పార్టీ సీనయిర్ నాయకుడు తురక నారాయణ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చి పార్టీ పెట్టి సేవ చేసిన వ్యక్తి అని అన్నారు. ఎల్‌కె అవ్వానీ 1980లో పెట్టిన బీజేపీ దేశ అభివృద్ధే లక్ష్యంగా నేటికి పనిచేస్తుందన్నారు. వ్యక్తి స్వామ్యానికి తావు లేకుండా ప్రజాస్వామ్యామే పరిరక్షణగా బీజేపీ నేటికి పరిపాలిస్తుందన్నారు. నాడు రథయాత్రతో దేశం మొత్తం తిరిగి ప్రజలకు సేవను అందించడంలో ముందున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వానికి భారతరత్న ప్రకటించడం దేశానికి గర్వకారణంగా ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వంలోని అర్హులైన వారందరికీ గౌరవం దక్కుతుందన్నారు.

## మదర్ సాహెబ్ మృతి పార్టీకి తీరని లోటు



కారేపల్లి,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :

సీపీఐ సీనియర్ నాయకులు షేక్ మదర్ సాహెబ్ ధశదినకర్మలు శనివారం కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద నిర్వహించారు. ఈ దశధిరకర్మలకు సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హాజరై మదర్ సాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ కార్యదర్శి యర్రా బాబు, సీపీఐ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మండల నాయకులు పుచ్చకాయల శ్రీను, బొమ్మల కృష్ణ, చెరుకూరి నర్సయ్య, ధనరాజు, సుధాకర్, బొచ్చు ధనమ్మ, బిక్షయ్య నాయక్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, వడ్డె వెంకటేశ్వర్లు, పురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంపీవో పర్వీన్

కారేపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



గత కొంత కాలంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఎంపీవో స్దానం యందు పర్వీన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. మండల ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ చేతుల మీదుగా జాయినింగ్ ఆర్డర్ పేపర్స్ తీసుకున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో విధులు వహించి కారేపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఇక్కడ ఎంపీవోగా విధులు నిర్వహించిన శ్రీనివాసరావు 4నెలల క్రితమే కొత్తగూడెం బదిలీ అయ్యారు.

## బాధిత కుటుంబానికి టీఆర్ఎస్ చేయూత



కారేపల్లి,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :

పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వైరా నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్‌లాల్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం సింగరేణి మండలం మేకలతండా గ్రామానికి చెందిన గుగులోత్ మల్సూర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సంబంధించి ఇన్సూరెన్స్ రూ. 2లక్షలు చెక్కును ఖమ్మంలో మల్సూరి భార్య గుగులోత్ లీలకు అంందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మాట్లాడుతూ.... పార్టీ సభ్యత్వం తీసుకొని ఎల్లవేళలా అండగా నిలిచే ప్రతి కొర్యకర్తను బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. బాధ్యత కుటుంబానికి తమ వంతు సహకారం చేస్తూ ప్రభుత్వం ద్వారా తగు సహాయం అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పంచాయితీ 10వ వార్డు సభ్యుడు బీఆర్ఎస్ మండల మైనార్టీ నాయకులు ఎస్కె గౌస్ ఉద్దీన్, మండల సింగరేణి జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, హన్మకొండ, రమేష్, బత్తుల శ్రీను, డొంకెన రవీందర్, భూక్యా సాములు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలి



మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

విద్యారంగ, సామాజిక సమకాలిన పరిస్థితుల అవగాహన కొరకు ఉపాధ్యాయుల్లో చైతన్యం కల్పించేందుకు ఫిబ్రవరి 11,12వ తేదీలలో ఖమ్మంలో జరిగి టిపిటిఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వేంనూరు పాఠశాలలో సంబందిత పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయిస్తూ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యావిధానం-2020లో విద్యలో ప్రైవేటీకరణ బలోపేతం అయ్యేవిధంగా ఉందని, సిలబస్ హేతుబద్దీకరణ పేరుతో విద్యలో అశాస్త్రీయ అంశాలను చొప్పించ చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు సంబందించి ఏ సమస్య పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగ హామిలన్ని త్వరితగతిన అమలు చేయాలని కోరారు.

## ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ



వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డులో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో దివంగతుడైన వరపర్ల ప్రమోద్ కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ తరపున రూ. 2క్షల ఇన్సూరెన్స్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి బానోతు మదన్‌లాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ మరికంటి డేడికఉమారి, వైరా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మద్దెల రవి, దిశా కమిటీ మెంబర్ కట్టా కృష్ణార్జున్‌రావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మాదినేని ప్రసాద్, ఏదునూరు శ్రీను, చింతపల్లి బుజ్జి, చరపల్లి రవీందర్, మరికంటి శివ, వరపర్ల ప్రమోద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపి కాంగ్రేస్ అభ్యర్థిగా మల్లు నందిని విక్రమార్కకు కేటాయించాలి: బత్తుల గీత



వైరా, ఫిబ్రవరి03,ప్రభాతవార్త:

ఖమ్మం పార్లమెటు నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టివిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మల్లు నందినివిక్రమార్కకు కాంగ్రేస్ అధిష్టానం టికెట్ ఇవ్వాలని వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు కౌన్సిలర్ బత్తుల గీత అన్నారు. శనివారం హైదరాబాద్‌లో కాంగ్రేస్ ఖమ్మం పార్లమెంటు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న మల్లు నందిని విక్రమార్క మద్దతుగా అక్కడికి వెళ్లారు. గీత మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రేస్ పార్టీలో ఒక సామాన్య కార్యకర్తలా ఉంటూ జిల్లాలో పార్టీ అభివృద్ధిగా పనిచేసే ప్రతి కార్యకర్తకు నేనున్నానని భరోసా ఇచ్చే మల్లు నందినివిక్రమార్కకు ఖమ్మం పార్లమెంటు కాంగ్రేస్ టికెట్ కేటాయించాలని ఆమె అన్నారు.

# సర్పంచ్‌ల పదవికి విరమణ గాని, ప్రజా సేవకు కాదు..

- కేసీఆర్ సర్పంచ్‌ల ఆత్మగౌరవాన్ని పెంచారు- పదవీ విరమణ పొందిన సర్పంచ్‌లను సత్కరించిన సండ్ర



**పెనుబల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

ప్రజాసేవలో ఉండి ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు పదవీ విరమణ అనేది తాత్కాలిక విరామం మాత్రమే అని కానీ ప్రజాసేవ నిరంతర ప్రక్రియని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సర్పంచ్‌లుగా ఐదేళ్ళ పదవీకాలం పూర్తి చేసుకుని విరమణ పొందిన మండలానికి చెందిన గ్రామ సర్పంచ్‌లను సండ్ర సత్కరించి కృతజ్ఞాభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. గ్రామాల అభివృద్ధి కి కేసీఆర్ తోడ్పడి గ్రామాల్లో సర్పంచ్‌ల ఆత్మగౌరవాన్ని పెంపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, చెక్కిలాల లక్ష్మణరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు,



ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు కనగాల సురేష్‌బాబు, మండల పార్టీ కార్యదర్శి భూక్యా ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ళూరి శేఖర్‌రావు, ఎంపిటిసి బెల్లంకొండ హైమావతి, నరుకుళ్ళ సత్యనారాయణ, కోమటి ప్రసాద్, మాగం రాఘవులు, యలమంచి శ్రీనివాసరావు, కోట ప్రభాకర్, ఆవిటి మారేశ్వరరావు, కొప్పుల రంగారావు, వాంకుడోత్ మురళి, బెల్లంకొండ చలపతిరావు, తడికమళ్ళ శేఖర్, నల్లమోతు వెంకటేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, మండల పరిధిలోని 28 గ్రామ పంచాయితీలకు చెందిన పదవీ విరమణ పొందిన సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ సస్పెండ్

**కల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సింగిశాల ప్రసాద్ రేషన్ డీలర్‌ను ఆర్డిఓ అశోక్ చక్రవర్తి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు విచారణ మేరకు విచారణలో అసెంబ్లి ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ప్రచారం చేసినట్లు విచారణలో ఋజువు కావడంతో సస్పెండ్ చేసినట్లు ఆర్డిఓ తెలిపారు. వారి స్థానంలో మరొకరిని తాత్కాలికంగా నియమించాలని తహశీల్దార్‌కు ఆర్డిఓ ఆదేశాలు జారీచేశారు. రేషన్ డీలర్ రాజకీయ ప్రచారం చేయకూడదనే నిబంధన ఉన్న లెక్కలేని తనంగా ప్రచారం చేసినట్లు కొందరు ఫిర్యాదు మేరకు సస్పెండ్ చేసినట్లు వారు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్



**కల్లూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

ఈ నెల 16వ తేదీన జరిగే సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజనం చేస్తున్న ఏఐటియూసి ఆధ్వర్యంలో సమ్మె నోటీసును మండల విద్యాశాఖ కార్యాలయంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియూసి రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, మధ్యాహ్న భోజన కార్మికులు రమాదేవి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం



**సత్తుపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త:**

దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలను విస్మరించి మొండిచేయి చూపిందని ఈ బడ్జెట్ వల్ల పేద ప్రజలు తీవ్రంగా నష్ట పోతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 47.65.768 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ గ్రామీణ పేదలకు ఉపాది హామీ కూలీలకు మూడు లక్షల కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 86 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని అంకెల గారడితో దేశ ప్రజలను మరొక మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇటు అంకెలు, అటు మార్పు దేశంలో నిధులు కోత పెట్టారని పేదలు, సామాన్యులు, కష్ట జీవులు కార్మిక వర్గం వూసే లేకండా బడ్జెట్ ప్రసంగం సాగిందని అంకెల గారడి తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ధరల తగ్గింపు ఊసే లేకుండా మోడీ ప్రభుత్వం వచ్చాక సామాన్యులు, నిరుపేదలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వాటి గురించి బడ్జెట్‌లో ఎక్కడ ప్రస్తావించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహించడానికి ఇచ్చిన బడ్జెట్‌గా ఉందని దీని వల్ల సామాన్యులకు, మధ్య తరగతి, కార్మిక రంగానికి ఒరిగేదేమీ లేదన్నారు.

# పదవి ఉన్నా లేకపోయినా ప్రజల సేవకున్నే

**మరిపెడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్త**

పదవి ఉన్నా లేకపోయినా గ్రామ ప్రజలకు సేవకున్నే అని ఉల్లెపల్లి మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు. శనివారం ఉల్లెపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్‌గా ఐదుసంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, ప్రజలు సర్పంచ్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పజెప్పారు. సేవ చేసే నాయకునికి పదవి అవసరం లేదన్నారు.



నాయకులోలన సేవ చేసే గుణం ఉన్నప్పుడు ఆపదలో ఉన్న వారికి తప్పనిసరిగా సేవ చేస్తారన్నారు.




## పదవీ విరమణ పొందిన సర్పంచ్ మారెళ్ళ మమతకు సన్మానం



**తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ పదవి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా శనివారం అన్నారుగూడెం ఎంపిటిసి గోవిందు విజయమ్మ, శ్రీనివాసరావు దంపతులు, ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, నరసింహారావు దంపతులు ఆమెను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి, ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర



**తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన ఇస్నేపల్లి పెద్ద కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం కృష్ణ కుటుంబాన్ని పరామర్శించి, కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, దొడ్డా చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరురాలు మృతి



**తల్లాడ, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సభ్యుడు మూకర బూషయ్య మాతృమూర్తి మూకర వెంకమ్మ (90) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, ఎస్వీ రాఘవులు తదితరులు వెంకమ్మ పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## ప్రమాదకరంగా విద్యుత్ స్థంభం





*ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామం గాంధీనగర్ బజార్‌లో ఓ విద్యుత్ స్థంభం ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రజలు



భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో గతంలో వేసిన విద్యుత్ స్థంభం కిందిభాగంలో తుప్పు పట్టి విరిగిపడేందుకు సిద్ధంగా ఉంది. తేలికపాటి వర్షాలు వచ్చినపుడు విద్యుత్ స్థంభం ఎర్త్ అవుతున్నది. గతంలో పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. తేలికపాటి గాలిదుమ్ములు వచ్చినపుడు స్థంభం ఎక్కడ విరిగి పడుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగే ప్రాణ నష్టం జరుగుతుందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. నిత్యం పశువులు, ప్రజలు తిరిగే ప్రాంతం కావడంతో ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు విద్యుత్ స్థంభాన్ని మార్చి సిమెంట్ స్థంభాన్ని వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రతి నెల అలవెన్స్‌ల చెల్లింపుకు ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయం

*కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు దసరా, సంక్రాంతి, వేసవి సెలవులలో కన్వీనియన్స్ అలవెన్స్‌లను కట్ చేయకుండా ప్రతి నెల ఇవ్వాలనే విజ్ఞప్తిని అంగీకరించి జీవో జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందుకు సహకరించిన దివ్యాంగుల సంక్షేమ శాఖ కమిషనర్‌కు ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి సపావట్ కిషన్ కామేపల్లి మండలం టేకులతండాలో శనివారం నిర్వహించిన సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఉద్యో,ఉపాధ్యాయుల సంఘం సభ్యులు రవి, హనుమ, మోహన్, భాస్కర్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌కె అద్వానీకి భారత రత్న పురస్కారం ప్రకటించడం పట్ల హర్షం

*కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరిగా ఉండి భారత రాజకీయాల్లో సుదీర్ఘ పాత్రను పోషించిన ఎల్‌కె అద్వానీకి భారత రత్న పు

రస్కారం ప్రకటించడం పట్ల ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్ నారాయణ హర్షం వ్యక్తం చేశారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో శనివారం వెంకటనారాయణ మాట్లాడుతూ....ఎంపీగా, కేంద్ర మంత్రిగా, భారత ఉప ప్రధానిగా దేశానికి సేవలందించడమే కాకుండా 1990లో రథయాత్ర పేరుతో సోమనాథ్ దేవాలయం నుండి అయోధ్య వరకు రథయాత్ర చేసి అయోధ్యలో రామ మందిర నిర్మాణం కొరకు కృషి చేసి హిందువుల్లో చైతన్యం నింపి నేటి రామ మందిర నిర్మాణానికి బీజం వేసిన మహోన్నత వ్యక్తికి ఈ అవార్డు రావడం ఆనందదాయకమన్నారు.భారతరత్న అవార్డుతో అద్వానీకి వన్నె వచ్చిందని కొనియాడారు.

## పది విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రణాళిక రూపొందించాలి

**-జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కే.రవికుమార్ వెల్లడి**



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళికలను రూపొందించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కే.రవికుమార్ వెల్లడించారు. చెరువుమాధారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న పదవ తరగతి అంతర్గత మార్కుల తనికీ చేస్తున్నతనిఖీ బృందం రమేష్, రత్నకుమారి, సుంకర మౌని, నాగార్జునలను శనివారం జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కే.రవికుమార్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి నారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఆర్.అరవిందకుమార్, ఉపాధ్యాయులు రత్నంరాజు, మంగేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## నర్సయ్య ఆశయాల సాధన కోసం కృషి చేయాలి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

సిపిఎం నాయకుడు తిగుళ్ళ నర్సయ్య ఆశయాల సాధన కోసం కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు పిలుపు నిచ్చారు. ఇటీవల కోనాయిగూడెం గ్రామంకు చెందిన సిపిఎం నాయకుడు తిగుళ్ళ నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం కోనాయిగూడెం గ్రామం నందు అమరజీవి తిగుళ్ళ నర్సయ్య సంస్మరణ సభ జరిగింది. స్వర్గీయ తిగుళ్ళ నర్సయ్య చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, తిగుళ్ళ నరసయ్య స్మారక స్థూపంను మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యులు, సిపిఎం పాలేరు డివిజన్ ఇంఛార్జ్ బండి రమేష్, సిపిఎం జిల్లా, మండల నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, రచ్చ నర్సింహారావు, భూక్య కృష్ణ, బెల్లం లక్ష్మీ, కట్టెకోల వెంకన్న, మీగడ లింగరాజు, బోయినపల్లి కొండలరావు,. బోయినపల్లి వీరయ్య, బొడ్డు ఆంజనేయులు, బొడ్డు వేణు, బొడ్డు ఉపేందర్, గోళ్ళ అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళగూడెం పాఠశాలలో చేతిపంపునకు మరమ్మత్తులు



*కామేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్ళగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో చేతిపంపుకు శనివారం పంచాయితీ కార్యదర్శి భూక్యా వెంకటేష్ ఆధ్వర్యంలో రిపేర్ పనులను నిర్వహించారు.హ్యాండ్ పంపు రిపేరుకు గురికావడంతో విద్యార్థులు అవస్థలు పడుతుండటంతో కార్యదర్శి వెంకటేష్ స్పందించి రిపేర్ పనులను నిర్వహించి విద్యార్థులు పడుతున్న నీటి కష్టాలను తొలగించారు.ఈ కార్యక్రమంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ, పంచాయితీ సిబ్బంది, మిషన్ భగీరథ లైన్‌మెన్ గోకినేపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



*ముదిగొండ,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :*

ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘ ముదిగొండ మండల కార్యదర్శి మరికంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్యాలెండర్ కాటమయ్య గుడి దగ్గర శనివారం ఆవిష్కఇరంచారు. ఈ సందర్భంగా గౌడ సంఘ పెద్దలు యువత పెద్ద ఎత్తున క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘ మండల కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... గీత కార్మిక సంఘ మండల కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... గీత కార్మిక సంఘ హక్కులకై అందరూ కలిసికట్టుగా పోరాడాలని మన హక్కులను సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాణాపురం గీత కాఇర్మక సంఘ సొసైటీ అధ్యక్షులు మరికంటి రామలింగం గౌడ్, కల్లుగీత కార్మిక సంఘ జిల్లా మాజీ అధ్యక్షులు వటికూటి వెంకటేశ్వర్లు గౌడ్, గ్రామ గీత కార్మిక సంఘ సీనియర్ నాయకులు వత్సవాయి సైదులు గౌడ్, మరికంటి వెంకటేశ్వర్లు, మరికంటి వీరబాబు గౌడ్, వీరబాబు గౌడ్, యువకులు వత్సవాయి లక్ష్మీనారాయణగౌడ్, మరికంటి నరేష్‌గౌడ్, సురుగు నర్సింహారావు, బెల్లంకొండ లింగయ్య, బెందు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ శ్రీను గౌడ్, మరికంటి వెంకట్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల అమ్మకాలలో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు: ఏడిఎ



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

ఎరువుల అమ్మకాలలో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు చేపడతామని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర హెచ్చరించారు. ఫెర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టమ్‌లో భాగంగా శనివారం బోదులబండ, చెన్నారం, రామచంద్రాపురం పిఏసిఎస్ సొసైటీల ఎరువుల గోదాములను, కొరట్లగూడెం గ్రామం లోని భవాని ఫెర్టిలైజర్స్, నేలకొండపల్లి గ్రామం లోని శ్రీనివాస ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ జనరల్ మర్చంట్స్ దుకాణాలను ఆయన తనిఖీ చేసారు. ఎరువుల అమ్మకాలను ఆయన పరిశీలించారు. ఎరువులు ఇ-పివోఎస్ మెషిన్ ద్వారా అమ్మి, బిల్లు బుక్‌లో వ్రాసి, రైతులకు బిల్లులను ఇచ్చి, స్టాక్ రిజిష్టర్‌లో ప్రతిరోజు వ్రాయాలని ఆయన చెప్పారు. గోడౌన్‌లో ఉండే ఎరువుల నిల్వలు సరిగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని ఆయన చెప్పారు. ఎరువుల అమ్మకాలలో ఎటువంటి తేడా లేకుండా చూసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏఇవోలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:**
గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ, వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు, ఉపాధిహామీ పథకం పనులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలకు, యువతను భాగస్వాములను చేయాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చివరిరోజైన 15వ తేదీన పండుగ వాతావరణంలో ముగింపు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సర్పంచ్‌ల స్థానంలో విధులు నిర్వహించే ప్రత్యేక అధికారులు గ్రామాల అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, ప్రజలకు సురక్షితమైన మంచినీరు సరఫరా చేయాలని అన్నారు. రానున్న వేసవిలో మంచినీటి సమస్య రాకుండా ముందునుండే కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేసిందని, ఆ నిధులతో అభివృద్ధి పనులను చేపట్టాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ ద్వారా గ్రామాలను పరిశుభ్రత పరిచేందుకు బాధ్యతగా నిర్వహించేందుకు చరనయలు తీసుకుంటామని అన్నారు. గ్రామ పంచాయతీల విధుల నిర్వహణపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పనకు మంగళవారం ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో గ్రామాలను పరిశుభ్రత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అందరినీ భాగస్వాములను చేస్తామన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు శ్రీనివాసరావు, మంగ్యా, ఏపీడీ రవి, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మిలు పాల్గొన్నారు.







# శాసనమండలి ఎన్నికలకు పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:**
వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉమ్మడి జిల్లాల శాసనమండలికి జరగనున్న ఎన్నికలకు పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు ఓటుహక్కు నమోదుకు నవంబర్ 2020 వరకు డిగ్రీ లేదా ఏదేని తత్సమాన విద్యార్హతలతో పట్టభద్రులైన వారు అర్హులని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 22,510 మంది ఓటుహక్కు నమోదు చేసుకున్నారని అన్నారు. ఓటుహక్కు నమోదుకు ఫారం 18 ద్వారా అన్ని తహసీల్దార్ కార్యాలయాలతో పాటు కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయాల్లో ధరఖాస్తులు అందజేయాలని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేయడానికి అవకాశం ఉందని, ఓటుహక్కు నమోదుకు ఫిబ్రవరి 6 వరకు మాత్రమే అవకాశం ఉందని, ఇంకనూ నమోదు కాని వారు తక్షణమే నమోదు కావాలని అన్నారు. మూడు రోజులు మాత్రమే సమయం ఉన్నందున పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 24న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటిస్తామని అన్నారు. పట్టభద్రుల నియోజకవర్గం ఓటరు నమోదుకు వచ్చిన ధరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణకు వచ్చే బూత్ స్థాయి అధికారులకు ఒరిజినల్స్ చూపించాలని అన్నారు.

# మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

**65కు పైగా కంపెనీలు, 5వేలకు పైగా ఉద్యోగావకాశాలు**

**జాబ్ మేళాను ప్రారంభించిన కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః**
యువత మెగా జాబ్ మేళ్ళాను సద్వినియోగం చేసుకొని ఉద్యోగావకాశాలు పొందాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. స్దానిక సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.... వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు మెగా జాబ్ మేళాను నిర్వహించడం చాల సంతోషంగా ఉందని, మెగా జాబ్ మేళాకు వచ్చిన వారు ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హైతరాబాద్, వరంగల్‌తో పాటు వివిద ప్రాంతాలకు చెందిన 65కు పైగా కంపెనీలు, 5వేలుకు పైగా ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ. 45వేల నుండి రూ. 50వలే వేతనం గల ఉద్యోగాలు 500లు ఉండగా, రూ. 25వేల నుండి 45వేల మధ్యలో 3వేలకు పైగా ఉద్యోగాలున్నట్లు ఆయన అన్నారు. ఎక్కడ అవకాశాలు ఉంటే, అక్కడకి వెళ్ళడానికి సిద్దంగా ఉండాలని, వచ్చిన ఏ చిన్న అవకాశమైనా విడిచి పెట్టక, ఒక్కో మెట్టు ఎదుగుతూ.. లక్ష్యం చేరాలన్నారు. ప్రతి ఉద్యోగం ఒక పాఠం వంటిదని, ప్రతి ఉద్యోగంలో ఎంతో నేర్చుకోవచ్చని, నైపుణ్యం, అనుభవం పొంది కెరీర్ పరంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం 2లక్షల ఉద్యోగ కల్పన చేయనుందని, ఇప్పుడు పొందె ఉద్యోగాలతో ఉపాధి పొందుతూ, మన కాళ్ళ మీద మనం నిలబడి, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్దం కావాలన్నారు. యువత, విద్యార్థులు అర్హతలను బట్టి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. ఉద్యోగావకాశం ఎక్కడ వచ్చిన చేయడానికి సిద్దం కావాలని సూచించారు. ఏలాంటి ఇబ్బందికర వాతావరణం లేకుండా అభ్యర్థుల ఇంటర్వ్యూలు సాఫీగా సాగేవిధంగా నిర్వహించాలని జాబ్ మేళా చేపట్టిన కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళాలో ఆర్డర్ పొందిన ఇవద్దరికి ఆఫర్ లేటర్లను అందజేశారు. ఇట్టి జాబ్ మేళాకు జిల్లాలో 11,530మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వివిధ కంపెనీలకు 1,122మంది యువత ఎంపిక కాగా, 2698మంది యువత షార్ట్ లిస్టెడ్ అయినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపీక చేసిన వారికి ఆఫర్ లెటర్స్ అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉద్యోగార్గులకు శుభాభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, జిల్లా ఉపాదికల్పనాధికారి కె శ్రీరామ్, జగన్నాథం, వివిధ కంపెనీల ప్రతినిదులు, ఉద్యోగార్డులు పాల్గొన్నారు.



# ఉద్యాన అధికారుల మామిడితోటల సందర్శన

**కొత్తగూడెం, ఫిబ్రవరి 3 – ప్రభాతవార్త:**




జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారులు మామిడితోటల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, చుంచుపల్లి, చంద్రుగొండ, సుజాతనగర్, జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి తదితర మండలాల్లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో ఉద్యాన అధికారులు మామిడి తోటలను సందర్శించి పరిశీలించారు. ప్రస్తుతం చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు రైతులకు తెలియజేశారు. రైతులు సూక్ష్మ పోషకాలు వాడాలని తెలిపారు. తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 2ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 2 గ్రాములు కలిపి పిచికారి చేయాలని అన్నారు. రైతులు పండుఈగ నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఫ్రూట్ బ్యాగింగ్ చేయుట, కార్బైడ్ రహితంగా మాగించుట లాంటి మేలైన పద్ధతులతో పాటు కోత అనంతర చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న, కేవీకే కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, శాస్త్రవేత్తలు నవీన్, ఆర్. శ్రీనివాస్, డాక్టర్ బి.శివ పాల్గొన్నారు.